నాలుగవ సంపుటము.] [ఆఱవ భాగము.

# గ్రంథాలయ సర్వస్వము.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘపక్షమున సంవత్సరమునకు ఆఱు భాగములుగఁ

ప్రకటింపఁబడు గ్రంథము.

పరబ్రహ్మాత్మికాం దేవీం ♦ భుక్తిముక్తిఫలప్రదాం
ప్రణమ్య స్తౌమి తామేవ ♦ జ్ఞానశక్తిం సరస్వతీం॥




కార్యస్థానము: బెజవాడ.

బెజవాడ ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు

అయ్యంకి వేంకటరమణయ్యచే ముద్రింపబడి ప్రకటింపబడియె.

సాంవత్సరిక మూల్యము. రు 3-0-0 । ౧౯౨౧. [విడిసంచిక వెల 0-౯-0.

# విషయసూచిక.

---


౧ ప్రాచీన హిందూరాజనీతియందు ప్రజాప్రభుత్వ ఐతిహ్యము. ౧౮౯
భావరాజు వెంకటకృష్ణారావుగారు.

౨ అనుకరణము. ౧౯౫
శ్రీ శేషాద్రిరమణకవులు.

౩ ఐదవ కృష్ణామండల గ్రంథాలయసభ. ౧౯౮
ఆహ్వానసంఘాధ్యక్షులగు కావూరి కోదండరామయ్యగారి ఉపన్యాసము.

౪ శ్రీశబ్దానుశాసనాంధ్రభాషామందిరము. ౨౦౦
ఓరంగల్లు — హరి బాపయ్యగారు.

౫ శ్రీ జయలక్ష్మీసమాజము. ౨౦౩
చివ్వాడ, చిత్తూరుజిల్లా.

౬ ప్రథమ పల్నాడు గ్రంథాలయప్రతినిధి మహాసభ, గంగవరము.

ఆహ్వాన సంఘాధ్యక్షులగు గోవి నరసయ్యగారి ఉపన్యాసము. ౨౦౫

అధ్యక్షులు కోల వెన్ను రామకోటీశ్వరరావుగారి ఉపన్యాసము. ౨౦౬

తీర్మానములు. ౨౦౭

౭ గ్రంథాలయములు బర్మాదేశము. ౨౦౭
మామిడి సుబ్బరామయ్య.

౮ బాలభట్టోపాధ్యాయ శిక్షాస్థానము, కోహాటు. ౨౦౯

౯ గంజాంమండల ఆంధ్రగ్రంథాలయ తృతీయమహాసభ.

ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీజగన్నాథపాడిఖడంగజమీందారుగారి ఉపన్యాసము. ౨౧౦

అధ్యక్షులగు శ్రీ దేవిడి జమీందారుగారి ఉపన్యాసము. ౨౧౨

పరబ్రహ్మాత్మికాం దేవీం ♦ భుక్తిముక్తిఫలప్రదాం
ప్రణమ్య స్తౌమి తామేవ ♦ జ్ఞానశక్తిం సరస్వతీం॥

నాల్గవ సంపుటము

# గ్రంథాలయ సర్వస్వము.

ఆఱవ భాగము


## ప్రాచీన హిందూ రాజనీతియందు ప్రజా ప్రభుత్వ ఐతిహ్యము.

### ప్రస్తావన.

భారతవర్షమందు ప్రజా ప్రాతినిధ్య ప్రభుత్వములా! సర్వదా ఆధ్యాత్మిక చింతా పరతంత్రులయిన హిందువులెక్కడ! ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వములెక్కడ! రాజనీతి శాస్త్రమెక్కడ! మతగురులును, నిరంకుశాధికారులును, వంశపారంపర్యముగ మూర్ధాభిషిక్తులగు రాజుల పాలనమున కలవాటుపడిన హిందువు లవియును గనేయెరుగరు. అను దురభిప్రాయముతో బరిహసించు వారనేకులు గలరు. ఇట్టి మిథ్యావాదమునందు మన బ్రిటిషుప్రభుత్వమువారింకను ఓడిపోరు. "ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వములుగాని, ప్రజాతంత్రసభాపద్ధతులనుగాని (Republican or parliamentary forms of Government) భారతీయులెన్నడును కని, విని, యెఱిగియుండరు. ప్రాపుటచేతను అట్టి సంస్థలు బ్రిటిషువారీదేశమునకు రాకపూర్వము, స్థాపింపబడకపోవుటచేతను, హిందువులట్టి ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వము నిర్వహింపజాలరు, మరియు వాంఛింపరు." అని వ్రాయ సాహసించిరి. (చూడుడు. Rowlatt Sedition committee Report. Published by of Govt. of India 1918). ఇది ప్రభుత్వమువారి యజ్ఞానమును, మౌర్ఖ్యమును, అసూయాపరత్వమును, ఔద్ధత్యమును జాటుచున్నది; గాని, యథార్థము బరిశీలించిచో, పాశ్చాత్య, ఆధునిక, రాజకీయ [illegible] ప్రపితామహులింకను నీభూమిపై జనన మొందుటకు పూర్వమే యొకప్పుడు భారతీయుల ప్రత్యేక రాజనీతిశాస్త్రము (Political philosophy) దండనీతి పద్ధతులు. (Political Systems) రాష్ట్రతంత్రములు. లేక రాజ్యవ్యవస్థలు. (Political Institutions) యుండెనని వేద్యమగుచున్నది.

తొలుతనుండియు, హిందువులు, నీతిశాస్త్రముపై (Political Scince) విశేష గౌరవమును, యుక్తమానమును జూపి ప్రాముఖ్యత నొసంగియుండిరి. కౌటిల్యుడు, జ్ఞానమును (Knowledge) నాలుగు భాగములుగ విభజించి, యందు నొకభాగమైన అర్థశాస్త్రము (Political secince) సర్వోత్కృష్ట [illegible] గణించెను. ఆ శాస్త్రము నాలుగు విధముల "[illegible]" మనియు (Economics) దండనీతియనియు (Politics; the science of Government) రెండుగ విభజించెను. మానవ సాంప్రదాయమువారు (The school of Manavas) [illegible] (Philosphy) [illegible] లేక అర్థశాస్త్రము (Economics) దండనీతి (Politics) [illegible]

యందే సమస్తవిజ్ఞానమును నిండియున్నదని వాదించిరి. బార్హస్పత్య సాంప్రదాయము వారు గూడ ( The school of Brihaspati ) అర్థిక, దండనీతిశాస్త్రములు రెండే, తెలిసికొన దగిన విజ్ఞానమని, సిద్ధాంతము చేసియుండిరి. నేర్వవలసిన శాస్త్ర మొక్కటియే యనియు, నది దండనీతియనియు, ఔశన సాంప్రదాయము వారి మతము. ఈకారణములవలననే గాబోలు, మహాభారతమునందు, వ్యాసుడు, కౌరవ పితామహుడగు భీష్ముని నోట నీమాటలు బలికించెను. *

మరియు భార్గవుడు ♦ మన్నులోకహితమునకై, తననీతి సారమున నిట్లుపదేశించెను. క్రియైకదేశబోధకములగు శాస్త్రములు పెక్కులున్నను, చతుర్వర్గ సాధకంబయిన నీతిశాస్త్రము సకల లోకోపజీవకము. శబ్దశాస్త్రము లభ్యసించకయు, లోక వ్యవహారానుసారముగ, పదార్థ సంబంధజ్ఞానము నందవచ్చును. సర్వాభీష్టదమును, ఎల్లరకు సమ్మతమునునగు నీతివిద్య (Political Science ) లోకపాలకుడగు రేనికవశ్యము. ఇయ్యది ధర్మమునకు, అర్థమునకు, సౌఖ్యమునకును తత్వజ్ఞానసంపాదనమునకును మూలము. నీతిశాస్త్రధారణముచేయు సామ్రాట్టులు అవలీల శత్రువులను బరిమార్తురు. నీతిమంతులగు రాజులు. శాసనపాలన కౌశలముచే ప్రజారంజకులగుదురు. ఇట్లే కామందకుడును నితర పూర్వపు రాజనీతిజ్ఞులును, రాజనీతి ధారణముచే యుటవలన మహారాజులందఱు రాజ్యములనుసంపాదించ గలిగి శాసన పాలనముచే నిర్వహింప సామర్థ్యము గలిగి యుండిరనియుపదేశించిరి.

## రాజనీతి విచారణయందు వివిధ సంప్రదాయములు.

క్రీ: పూ॥ 4, 5 శతాబ్దములందు భరతఖండమున రాజకీయ వేత్తలచే, దండనీతి విశేషముగ చర్చింప బడుచుండెను. విశ్వాసార్హమైన వాదము నొకదానిని డా. యఫ్. డబ్ల్యూ. థామస్ నెలకొల్పియున్నాడు. ఆతడు యీవిషయమై యిట్లు వ్రాసియున్నాడు. “క్రీ॥ పూ॥ 4, 5 శతాబ్దములందు, దండనీతి ప్రతిష్ఠాస్పద విషయముయియుండెను. ఆకాలమున రాజనీతి విశారదు లనేకులు దేశమందెల్లెడలను విస్తరించి యుండుటచేత వారి వారి యభిప్రాయ భేదములవలన, వివిధములయిన సంప్రదాయము ( School ) వెలువడెను. అందు, మానవ, బార్హస్పత్య, ఔశనస, తక్షశిల, అంభీయ, పరాశర సాంప్రదాయములు సుప్రసిద్ధములు, అట్లే, భారద్వాజ, విశాలాక్ష, పిశున, కౌణపదంత, వాతవ్యాధి, బహుదంతిపుత్ర, మున్నగు మహాపురుషుల యభిప్రాయములు. విశేషముగ వినుతికెక్కినవి.”

[ చూడుము. A Barhaspati Sutra Le-Museon, Mars 1916 ] ఈసాంప్రదాయముల వారి సిద్ధాంతములను, తన అర్థశాస్త్రమునందు విమర్శించి, తన మతములకును వాటికిని గలభేదమును కౌటిల్యుడు జూపియుండెను. ఈ కౌటిల్యునికే విష్ణుగుప్తుడనియు, చాణక్యుడనియు, నామాంతరములు గలవు. ఈతడే, మౌర్యసామ్రాజ్య సంస్థాపనాచార్యుడైన చంద్రగుప్త చక్రవర్తియొక్క మహామంత్రిశేఖరుడు. చంద్ర

---

* మజ్జేత్త్రయీ దండనీతౌ హతాయాం, సర్వే ధర్మాః ప్రక్షయేయుర్వివృద్ధాః ।
సర్వే ధర్మాశ్చాశ్రమాణాం హతాస్స్యుః క్షాత్రే త్యక్తే రాజధర్మే పురాణే. — 28
సర్వే త్యాగా రాజధర్మేషు దృష్టాః సర్వా దీక్షా రాజధర్మేషు యుక్తాః ।
సర్వే లోకా రాజధర్మే ప్రవిష్టాః, ... ... ... ॥ 29

మహాభారతము. శాంతిపర్వము – 63 అధ్యా॥

♦ దండనీతి నాశిల్ల, వేదములును, సద్వృత్తములును, చెడును. రాజిది క్షత్ర ధర్మంబునకు లోనయి సద్ధర్మంబులును జనును, భూపాలము సంస్కార రహితమై చెడును. చాలహీనతచెందును. అట్లగుటవలన ప్రజలకు చేటావహిల్లును. మరియు సర్వత్యాగములును రాజధర్మమునందే సాధింపబడుచున్నవి. రాజధర్మము నందు సమస్తదీక్షలును సంగ్రహింపబడుచున్నవి. సర్వలోకములును రాజధర్మమే (శ్రేష్ఠము.)

♦ ( శుక్రనీతిసారము- ౧ అధ్యాయము. శ్లో॥ ౮—౧౩. )

గుప్తుని కాలము. ( క్రీ॥ పూ॥ 322 ) వాడయిన నీతి గ్రంథకరుడు, అందలి సిద్ధాంతములును, క్రీ॥ పూ॥ నాలుగవ శతాబ్దమునాటివే యని నిశ్చయముగ నుడువ దగును. కౌటిల్యుని వాదములను, యూరపు లరువాత కాలమునాటి వని యెంచబడుచున్న వ్యాసుడు, యాజ్ఞవల్క్యుడు, శుక్రుడు, కామందకుడు, సోమదేవుడు నీలకంఠుడు, మున్నగు రాజనీతిజ్ఞులును, వారివెనుక మధ్యయుగమువారును మధ్యయుగమాదిగ, మహారాష్ట్రసామ్రాజ్య స్థాపన కాలము వరకును, గల రాజనీతి విశారదులు అనుసరించి, నూతన రాజ్య తంత్రములను ( Political Institution ) గల్పించియుండిరి. ( చూడుడు. Mukandidal Republican Tradition in Anciant Hindu Polity) పిమ్మట మహారాష్ట్రుల విజృంభణముతో, నూత్న వ్యవస్థలును ఉద్భవించెను. శివాజీమహారాజునకు, గురువును, సచివుడును, రాజ్యతంత్రజ్ఞుడును నగు శ్రీరామదాసస్వామి నూతన రాజకీయ వ్యవస్థల ననేకముల సృజించెను. ఆ నూతన సంస్థలు, ప్రాచీన హిందూరాజనీతిజ్ఞుల యనుభవజ్ఞానములపై బునాది వేయబడినవి. ఈకారణము వలన మహారాష్ట్రుల రాజ్యతంత్రములు, యింకను నీతిశాస్త్రపండితులకు, విమర్శనీయములును, పరిశోధనీయములునై యున్నవి. అవి మన రాజనీతి శాస్త్రజ్ఞాన వృద్ధికి వలయు, విషయసామగ్రి నొసంగగల గనులు. స్వాతంత్ర్యమును, ఛాయలీలగనైనను కడసారి ప్రకటించినది మహారాష్ట్ర సామ్రాజ్యము. అయ్యది పదునెనిమిదవ శతాబ్దాంతమునకు బూర్వమే నాశనము నొందెను. అయినను దక్షిణమున యింకను ననేక రాష్ట్రములలో రాజనీతి విశారదులచే, చింతన గావింపబడుటచే, పైన వచించిన దండ నీతి వేత్తల గ్రంథములనేకములు దక్షిణ హిందూస్థానమునందే యుపలభ్యమయ్యెను. ( Mukandi Lal Ibid).

మన ప్రాచీన హిందూరాజ్య ధర్మాను శాసనుల (Political Philosopohers ) లౌకికాభిప్రాయములు ఆధునికదండనీతిదృక్పథమున విమర్శించు వారును గ్రీకురాజనీతి నిపుణుడును, తత్త్వజ్ఞానియు నగు ప్లేటో మనీషి జననమున కొక శతాబ్దమునకు బూర్వమే, హిందుస్థానమే భారతవర్షమున ప్రతిపాదింపబడిన వను వాదము నొప్పుకొనుటకు, కొందరు విముఖులగు చుందురు. ఇందు వింతయేమి? పాశ్చాత్య జనసామాన్యమునకంటె నెన్నెను డుంగులలో నాగరికతయందు నిస్పృహులై ప్రతిభాశూన్యులై అజ్ఞానాంధకారమున మునిగియుండి ప్రపంచజ్ఞాన మొకించుకయులేక, నిరంతరము ఆధ్యాత్మికచింతా పరతంత్రులయి యుండిన భారతీయులకెక్కడి రాజనీతి ప్రశంస యని వారికిదోచును. అసహాయముచేతను, ఔద్ధత్యము వలనను, బదికించు పాశ్చాత్యులకు యథార్థములెట్లు గోచరించును? అయినను, పాశ్చాత్య సంస్కృత పండితులలో సుప్రసిద్ధులగు తామసు పండితుని, యమోఘమగు యాశీర్వచనమువలన హిందువుల దండనీతిశాస్త్రము ప్రాపంచిక విజ్ఞాన చారిత్రమున, నుత్కృష్టస్థానము త్వరలో నలంకరింప గలదు. ఎవ్వరేమనుచున్నను ప్రతిభారతీయుని హృదయమును సగర్వముగ వికసింపజేయు, యథార్థము వచింపవలసి యున్నది. నిజము పరికించినచో హిందూయుగమునందలి భారతీయుల రాజ్యసంస్థలు, ప్రపంచమందు పదునేడవ శతాబ్దమువరకున్న వానికంటె సర్వోత్కృష్టతరములయిన వని వచింపవచ్చును.

( చూడుము. జయస్వామి ప్రణీతమైన " An Introduct on to Hindu Polity.")

మన చరిత్ర నిర్మాణమునకు వలయు సాధన ప్రమాణములు హైందవ సారస్వతమునందంతటను నిబిడీకృతమై యున్నవి. వేదములు, పురాణములు, స్మృతులు, ఉపనిషత్తులు మున్నగు సంస్కృత సారస్వతమును, ప్రాకృత, భాషాగ్రంథసముదాయమును ముఖ్యములగు ఆధారములై యున్నవి. ఇటీవల పరిశోధన శాఖవారిచే భూగర్భమునుండి, వెలికి దీయబడిన, శిలాశాసన ముద్రణలేఖ్యములును, విశేషముగ తోడ్పడుచున్నవి. ( Lithic and Numis matic Records). ఇంతియ కాదు. సాంప్రదాయానుగముగ వచ్చుచుండిన రాజనీతి విశారదులచే, సమకూర్చబడి నేటివరకు యథాపూర్వముగ నిలిచి యున్న పారిభాషిక గ్రంథములు మనకదృష్టవశమున జాల గలవు. అట్టి గ్రంథములలో కౌటిల్యుని అర్థశాస్త్రము, ఉత్కృష్టమయినది. ఈగ్రంథమునందు చాణక్యుడు పదునెనిమిది వివిధ సంప్రదాయములను ( Schools ) రాజధర్మానుశాసనుల మతసిద్ధాంతముల నువిమర్శించి యుండెను. ప్రాచీనుల రాజధర్మములు మహాభారత శాంతిపర్వమునందు భీష్ముడు, ధర్మరాజున కుపదేశించెను. సభాపర్వము నారదుడు మరికొన్ని రాజధర్మముల నుపదేశించెను. మొత్తముమీద మహాభారతమున సుప్రసిద్ధులగు రాజధర్మాను శాసనుల (Political philosodphers) సంప్రదాయములు వర్ణింపబడియున్నవి. కావున, నీక్రిందవివరించిన గ్రంథములు, చరిత్రనిర్మాణమునకు ముఖ్యసాధనములని వచింపవచ్చును.

౧ మహాభారతము, శాంతిపర్వము- రాజధర్మానుశాసనము,

౨ అర్థశాస్త్రము, (౩) కామందకీయ నీతి.

౪ పంచతంత్రము, (౫) నీతివాక్యామృతము.

౬ శుక్రనీతిసారము. (౭) స్మృతులందు, చెప్పబడిన రాజధర్మములు, (ఇవిగాక మనకు ప్రస్తుత మయ్యుగా శివాజీమహారాజు గురువగు శ్రీ రామదాసస్వామిచే నుపదేశింపబడిన.)

౮ దాసబోధయను గ్రంథమునగూడ ప్రమాణమే.

ప్రాచీనకాలమున, హిందూసంఘ రాజకీయస్థితి తెలుసుకొనుటకు బూర్వము, ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వసాంప్రదాయము నిరూపించుటకు ముందు, యీవిషయమై పాశ్చాత్యపండితుల పరిశోధనలగూర్చి కొంత చెప్పవలసి యున్నది. భారతభూమియందు ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వములున్నట్లు, మనవారికేగాక, పాశ్చాత్య చరిత్రకారులకే చాలకాలమువరకు తెలియదు. 1902 వ సంవత్సరమున సుప్రసిద్ధ పాలీ భాషాపండితుడగు ప్రొఫెసరు డేవిడ్సు, (Buddhistic India) "బౌద్ధ భారతము" యను నొక గ్రంథము వ్రాయుచు కాకతాళీయముగ నిట్లనెను. "తొలుతనే బౌద్ధమతాయత్తములైన ఆర్య (ప్రాంత) దేశములందు యింకను చిన్న చిన్న కులీనగణాధిపత్య ప్రభుత్వములు శేషించియుండినట్లు కనబడుచున్నవి. కొంచె మించుమించుగ బలాఢ్యములగు రాజ్యములకు సామంతీకములై సంపూర్ణ స్వాతంత్ర్యము గలిగియో, లేకయో చాలకాలమువరకు గణజన రాష్ట్రములు గూడ, అనతిసంకీర్ణములై యుండినట్లు ప్రాచీనబౌద్ధ లేఖ్యములవలన వేద్యమగుచున్నది. (చూడు Buddhistic India Pages 19, 20.)

ఆసంవత్సరమందే, చరిత్రకారుడగు విన్సెంటుస్మిత్తుగారు, రాయలు ఏషియాటిక్ సొసైటీవారి (జర్నలు) పత్రికయందొక వ్యాసము వ్రాసియుండిరి. ఆవ్యాసమునందలి విషయములను సులభముగా నిరూపించుటకై పంజాబుదేశపటము నొకదానిని వ్రాయించిరి. అందాయన ప్రాచీన కాలమున పంజాబుదేశమునందు గను జాయతమైన గణజనరాష్ట్రములను (Republican States) నిర్దేశించియున్నాడు. గణజన రాష్ట్రములలో ప్రసిద్ధములైన మాళవ గణజనులు, ఝంగ జిల్లాయందును మాంటిగోమరీ జిల్లా మూలస్థాన ప్రాంతమునందుండిరనియు, క్షుద్రకులను నొక గణజాతి (Republican tribes) అమృతసరము, గురుదాసపురము, కాంగ్రా, హోషియార్ పురము, మున్నగు పట్టణ ప్రదేశము లాక్రమించి యుండిరనియు, నిరూపించి యున్నాడు. తరువాత పదిసంవత్సరములు గడిచెను. అంతనేకశిలాశాసనములు, నాణెములు, విశేషముగ లభించెను. మధ్య మాగాణములయందు దొరకిన నాణెములలో నొకనాణెముపైని "మాళవగణస్య" యను పద మొకటి గానుపించెను. అపుడే గణశబ్ద భావమెవరికిని తెలియకుండుటయు, దాని హేతుగర్భము గోచరింపకుండుటయు దటసించుటచే, యీశాసన నాణెములను బరీక్షసేయ, ఫ్లీటు, తామసు, ఫాయి, మున్నగు ఐరోపియను పండితులును జయస్వాలు మున్నగు, భారతీయులును నారంభించిరి. గణపదమునకు ఫ్లీటు పండితుడు, జాతి (tribe) యని గాని శ్రేణి (Corporation) యని గాని వ్యాఖ్యానము చేయుటకు, సమంజసముగాదనియు, యీపదము "ప్రత్యేకముగ నైరాజ్యములను (Kingless) స్వాతంత్ర్యములుగల రాజ్యసంస్థలు గలిగియుండి స్వల్పసంఖ్యాకులగు కులీన ప్రభుత్వముక్రిందగాని, ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వము క్రిందగాని రక్షింపబడుచుండిన పట్టణములందలి జనులకు వర్తించునట్లు స్ఫురించుచున్నదని వ్రాసియున్నాడు. ఈ యభిప్రాయమునే, కాశీప్రసాదు జయస్వామి పండితుడు, గణపదమునకర్థము నన్వేషించుచు పరిశోధనగావించి తుదకు గణశబ్దమునకు (Republic) ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వమని యర్థము చెప్పెను. ఆతని అభిప్రాయమునందు గణశబ్దము పైన వచింపబడినలక్షణములు గల్గిన ప్రజానీతి ప్రభుత్వమునకు పారిభాషికశబ్దము. జయస్వాలుగారి వాదము, సహేతుకముగ నుండుటచేత వారి వాదమునే అంగీకరించుట మనకిపుడు కర్తవ్యము. (చూడు. An Introduction to Hindu Polity) జయస్వాలుగారి వాదమును సమర్థించుటకు సంస్కృత, పాలీ, సారస్వతములందు ప్రమాణవచనము లనేకములున్నవి. వాటిని ముమ్ముందు పరీక్షింతము.

సంస్కృత పాలీ సారస్వతము లందలి ప్రమాణవచనములను విచారణచేయుటకు ముందు మనదేశమును మన రాజ్యతంత్రములును సాంఘికజీవనమును ప్రత్యక్షముగ జూచియుండిన గ్రీకుల లేఖ్యములు కొంతవరకు పరీక్షించి తరువాత సంస్కృత పాలీ సారస్వతమునందలి వచనముల యదార్థమును స్థిరపరుపవలయును. గ్రీకు చరిత్రకారుల గ్రంథములందలి ప్రమాణములు (Evidence) మన కత్యంత ముఖ్యములు. వారు మనదేశమునందు ప్రత్యక్షముగ జూచిన విషయములనే తమగ్రంథములందు జొ

ష్ఠించియుండుటచేతను, మన దేశమందును వారిదేశము నందువలెనె వాడుకలోపడియుండిన ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వములు ( Republican forms of Government ) గల్గుటచేతను వారి లేఖ్యములెంత మాత్రమును సత్యదూరములు కాజాలవు. మీదుమిక్కిలి వారు మనదేశమున మాళవ, క్షత్రియ, క్షుద్రక, అగాష్ట్రిగ, గణజనుల పరిపాలనావిధానములను జూచినపుడు వ్రాసిన చరిత్రాంశములు సంస్కృత పాలీ సారస్వతము నందలి నిదర్శనములను శిలాశాసనములమీదను, నాణెములమీదను ముద్రింపబడిన వచనములవలనను, మనకు ద్యోతకమగుచున్న సిద్ధాంతములను దృఢపఱచుటకు తగిన నిదర్శనములుగానున్నవి.

విశ్వజితుడైన అలెగ్జాండరు హిందూ దేశమును వదలి స్వదేశాభిముఖుడై పోవునప్పుడు, సామ్రాజ్య చక్రవర్తి చంద్రగుప్తునితో సంధిగావించుకొని, యాతని కొల్వుకూటమున మెగాస్తనీసను యవనుడొకనిదూతను బంపెను. ( క్రీ॥ పూ॥ 302 ) మెగాస్తనీసు తనగ్రంథమునందొక చోట యిట్లు వ్రాసియుండెను. "డయోనిసియసు మొదలుకొని చంద్రగుప్తుని వరకుగల 6042 సంవత్సరములలో నాలుగువందల ఏబదిముగ్గురు రాజులు మగధరాజ్యమును పరిపాలించియుండిరి. మధ్యమధ్య రాజులు తొలగింపబడుటయు, మూడుపర్యాయములు ప్రజాతంత్రరాజ్యములు స్థాపింపబడుటయు తటస్థించెను, అట్లు కొన్ని యేండ్లు గడచువరకు రాజుల ప్రభుత్వము ( Monarchy ) ప్రజాతంత్ర పరిపాలనమున లీనమైపోవుటయు, పట్టణములందు జనులు ప్రజా ప్రతినిధి ప్రభుత్వములు నెలకొల్పుటయు గూడ జరిగెను." (ప్రజాప్రతినిధి ప్రభుత్వ మనుభవించుచుండినట్టియు, తనకు సమకాలీనములైనట్టియు ( Republics ) గణముల నితడు కొన్నిటిని పేర్కొని యుండెను. "మాల్టికోరె, ( మాళవగణ జనము ) సింఘే, మారోహే, బసిర్గే, మరానే ( Malticorae, Sunghae, Marohae, Basirgae, and Marani ) మున్నగు జాతులవారు స్వతంత్రజీవులు. వారలకు అధీశ్వరుడొకడు రాజులేడు. ( Kingless ) వారు పర్వతశిఖరములపై పురములు నిర్మించుకొని కాపురముందురు." ( చూడుము. Magasthenes Trog. 9 Micrindle. ) "మెగస్తనీసు తనకు సమకాలీనము లయిన నైరాజ్యము లగు ( Kingless ) రాష్ట్రములు వేరుగను, స్వయంశాసితములగు పట్టణములు ( Self Ruled cities ) వేరుగను, అక్షీణశక్తులయిన రాజుల యధీనత క్రిందనున్న రాజ్యములను వేరుగను, విస్పష్టముగ జెప్పి యున్నాడు. ( చూడుము, Prof. Hopkins in J. A. O. S XIII. page 136.)

మన దేశమును సందర్శించిన మహాభాగులలో అర్రియను వాడొకడు. ఈతడు అబాస్తోనాయి ( Abastoni ) కతోయి ( Kathoi ) క్షత్రియులు అరాహితాయి ( Arahitai ) (కీ॥ శే॥ తెల్సెను పండితుడు మహాభారతమునందుదాహరింపబడిన అరాష్ట్రులనియు, రాజులేకపోవుటచేత వీరలకాపేరు గలిగెననియు గూడ నిరూపించుచున్నాడు) మొదలగు జాతులవారు స్వతంత్రులనియు వారలకు రాజు లేడనియు స్వయంశాసితులనియు గూడ జెప్పుచున్నాడు.

అట్లే నాశియనులు ( Nasians ) యను యింకొక జాతివా రున్నారనియు, వారలకు మూర్ధాభిషిక్తుండగు రాజులేడనియు స్వల్ప సంఖ్యాకులైన కులీనులు కొందరి పరిపాలనముక్రింద నున్నారనియు, నాకులీనుల ( Anisterany ) కొక యధిపతి యున్నాడనిగూడ చెప్పుచున్నాడు. మాలోయి, ( Maloi ) మాళవ జనులు స్వతంత్రులగు నొక ప్రత్యేక తెగవారని ప్రశంస చేసెను. క్షుద్రకులను వర్ణించుచు, వారు గాఢమైన స్వాతంత్ర్యాభిమానము గలవారనియు, వారలు అలెగ్జాండరునకు పూర్వము పెద్దకాలము స్వేచ్ఛాపరతంత్రులైయుండి యాజగజ్జేతను వశమైపోక నిగ్రహించి నిలిచి యుండగల్గిరనియు గూడ బొగడెను. ( చూడుము. Mcnidle Ancient India pp. AI. EC. G. Ae.) కరియసు యను మరియొక యవనుడు, క్షుద్రకులు పెక్కుమంది నాయకులుగలిగిన స్వయం శాసితయగు స్వచ్ఛంద జాతియని వర్ణించి యున్నాడు. మరియు శబర్కెయను నింకొక తెగవారు గలరనియు వారు మిక్కిలి సమర్థులనియు, ప్రజాప్రతినిధి ప్రభుత్వమువారి రాజ్య పద్ధతియనియు, చెప్పియున్నాడు. నెట్రోసి యను అన్యతెగవారలొక సభగలదట. అందు వారు ప్రధాన రాజకీయ లౌకిక విషయములను చర్చింతురట.

డయొడోరసు అనువాడు తన గ్రంథమునందిట్లు వ్రాసి యుండెను. "శంబసైలుజాతివారలు ప్రజాప్రభుత్వ పాలితములైన పట్టణములయందు వసింతురు. అట్టివారి ప్రజాతంత్రపర రాష్ట్రములలో ( City state ) పాటలపురము, సుప్రసిద్ధమైనది. ఆపురపాలన విధానమన్ని విధములను స్పార్టాపట్టణ ప్రభుత్వ విధానమును బోలియున్నది." గ్రీకులు ( యవనులు ) తొలుత భరతఖండమును సందర్శించుటకు పూర్వమునుండియు విశ్రుతమైన

పాటలపురమును గూర్చి వినియుందురు. అంతియ గాక వారు భరతఖండమునకు వచ్చినపుడు వారి దృష్టిని యాకర్షించినది. వారి కన్నివిధములచేతను గ్రీకుపట్టణముతో సారూప్యము గలదియు నగుటచేతనే ఈపురమందు రెండు ప్రసిద్ధములైన వంశములు గలవు. వంశ పారంపర్యముగ, సేనాధిపతులుగు నావంశజులనే అభిషేకించుచుండిరి. మిగిలిన రాజ్యపాలన మంతయు పెద్దలందఱు కూడిన సభయందు నిర్వహింపబడు చుండెను. (Mc-Rindle p. 2,292, 296, 380.) ఈదేశ బ్రాహ్మణుల గణములుగూడ నుండెనని తెలుపుచున్నాడు. (XVII, 130-01.) "సాంబులను సంహరించు ప్రయత్నములు జరుగుచున్నప్పుడే బ్రాహ్మణుల పట్టణముల నుగూడ ముట్టడింపవలయును" ఈ బ్రాహ్మణపుర రాష్ట్రములను అరియను నాతడుగూడ ప్రశంస చేసియుండెను. (VI. 165 Mc-Rindle) అలెగ్జాండరు హిందూదేశము జయింప నాకాంక్షగొని పంజాబుదేశమును చుట్టుముట్టునప్పుడు యీ బ్రాహ్మణ పుర రాష్ట్రములు (Bralımin city states) నిరుపమాన ధైర్యసాహసములతో యవనుల ప్రతిఘటించి కీర్తి నేయుమయ్యెను. అలెగ్జాండరుతోడ కయ్యమునం దితరగణ జనులను ప్రాణములుండు నంతవరకు స్వాతంత్ర్య రక్షణార్థము ధైర్యముతో పోరసలుపవలసినదని యీ బ్రాహ్మణగణ జనులు ఉత్సాహము బోసి పురికొల్పి యుండిరట! ఇంతియ కాదు. పరాజితులైన బ్రాహ్మణగణజనులు, అలెగ్జాండరుతో సంధి గావించుకొనుచు తమ స్వాతంత్ర్యమును గోల్పోవుట కొడంబడునపుడు యీ బ్రాహ్మణులే వారల నివారించిరి. అట్టిది వారి దేశ స్వాతంత్ర్యాభిమానములు.

విన్సెంటుస్మిత్తుగారు తమ ప్రాచీన హిందూదేశచరిత్రమందు, మాళవ, క్షత్రియ, క్షుద్రక గణజనులే అలెగ్జాండరుతో దారుణముగ ప్రతిఘటించి పోరాడిన రాష్ట్రములు. (Early History of India p 94) అని వచించి యున్నారు, అలెగ్జాండరు కూలంకషముగ పంజాబు రాష్ట్రములన్నిటిని జయించివేయునప్పుడు ఈ మాళవ క్షుద్రగణ జనులు, అంతవరకు కాలవిలంబనము చేసియుండినను తెలివి తెచ్చుకొని వారివారి యంతఃకలహములు, మత్సరములు, మఱచి పోయిరి. తాత్కాలిక విపత్తునుండి తమజాతిని, స్వాతంత్ర్యమును గాపాడుకొనుటకు నేకమై యెదిరించిరి. ఒక్క క్షుద్రక గణమునకే యెనుబదివేల కాల్బలమును, పదివేల అశ్వదళమును, ఏడునూర్ల రథములును, యుండెనట! ఇంత సైన్యసామర్థ్యములుండియు యీగణజనులు తొలుతనే జాతీయభావములతో నేకమయి యెదిరించినిలిచిన జగజ్జేతయను ఖ్యాతిగన్న అలెగ్జాండరునకీ దేశమున నిలువ నీడయైన లేకుండకపోయి యుండును. ఈ గణజనుల స్వార్థపరత్వము, అన్యోన్య సంఘర్షితమయిన స్వాతంత్ర్య జీవనమును వారి నాశనమునకు మూలకారణములయ్యెను.* వారల లోకువను బురస్కరించుకొని, కుటిలుడగు కౌటిల్యుడు మౌర్య సామ్రాజ్యనిర్మాణమునకును పరిపాలనా విధానము కేంద్రీకృతము గావించుటకును మెల్లమెల్లగ గణజనులను సంహరించెను. కౌటిల్యుడు తన♦అర్థశాస్త్రమునందు ప్రత్యేకముగ నొకపరిచ్ఛేదమునందు గణపద్ధతిగూర్చి చర్చించి యున్నాడు. ఈ విషయముగూర్చి మున్ముందు వ్రాయగలను.

ఇంతవఱకును విదేశచరిత్రకారుల పరిశీలించి యుంటిమి. స్వదేశవిషయము లెంతవఱకు సంస్కృత పాలీ, సాహిత్యమువలన దెలియవచ్చు విశేషాంశములు చరిత్ర నిర్మాణమునకు సాధన ప్రమాణములలో పరిశీలింతుము.

— భావరాజు వెంకటకృష్ణారావు.

---

* చూడుము. కాశీప్రసాదజయస్వామిగారి An introduction to Hindu polity మరి లా ముకుందలాలుగారి "Republican Tradition in Ancient India."

♦ అర్థశాస్త్రము. ఆర్. శ్యామశాస్త్రిగారి భాషాంతరీకరణము.

# అనుకరణము

అనుహారము అనుకారము అనుకరణమను మూఁడుశబ్దములు సమానార్థకములు. అనుకరణమన ననుకరించుటయని యర్థము. ఒక చిత్రపటమునుజూచి మఱియొక చిత్రపటమును వ్రాయుట యనుకరణమని వ్యవహరింతురు. ఒకవస్తుధర్మము నింకొక వస్తు వవలంబించుటయే యనుకరణమని ముఖ్యార్థమగునగును. అనుకరణ శబ్దము డుకృఞ్ అను ధాతువువలన జనించినది.

అనుకరణము నాంధ్రకవులు కవితలో నెంతవఱకుఁ జూపిరో యందు యుక్తాయుక్తము లేవియో పరిశీలించెదము. ముఖ్యముగ ననుకరణములను నాలుగువిధముల విభజింపవచ్చును.

1 భావానుకరణము
2 కథానుకరణము
3 పదానుకరణము
4 శైల్యనుకరణము

చతుర్విధములగు నీయనుకరణములలో నాంధ్రకవు లెటుల వర్తించిరో తెలిసికొనుటకే యీవ్యాసము వ్రాయుచున్నారము. భావానుకరణమును ముందుగఁ బర్చించుదము. భావానుకరణమున సమకాలికులు పూర్వులు నగు కవులగ్రంథములలోని పద్యములలోఁగల యూహల సంగ్రహించి తమ నుడువులతో మార్చుటయని యర్థము నెప్పకొందము. నన్నయాదులు భారతము నాంధ్రీకరించి భారతకథయే గాక యందలి భావములను సైతము తెనిఁగించినారు. ఇది యాంధ్రీకరణస్వాతంత్ర్యము గాని భావానుకరణము కాదు. భావానుకరణము భారతము వ్రాయుచు రామాయణములోని భావములను స్వకపోలకల్పితములగు భావములనుగ వాడుకొనుటయే. దీనినే భావచౌర్యమను సంకేతముతో వ్యవహరింపవచ్చును. కవిత్రయమువారి గ్రంథములలో నిట్టి భావానుకరణము కానరాదు. ఇకఁ గవిత్రయమును దృష్టిపథమునం దుంచికొని పిదపకవు లెటుఁ బ్రవర్తించిరో గ్రంథనిదర్శనములతోఁ దెలిసికొందము.

ఉ॥ బాధితశత్రుపక్షులగు పాండునృపాలురదుఃఖహార్తమ
త్సాధములైనసౌబలదినాధిపసూనులయొద్దనప్పు డు
ర్యోధనుఁడాదిగాఁగసుతులున్నసభన్ వినిదుఃఖి
తార్తుఁడై
యోగ్యరతాస్త్రీలందఱు విపినద్రోహపుఁజై।
భారతము, ఆదిపర్వము.

సీ।
ఆ మనియేడ్చె యావటచిత్రా
హరివిలాసము.

నన్నయభట్టారకుని పద్యములోని శోకమును శ్రీనాథుఁడు హరవిలాసములో నిక మార్చుకొనియున్నాఁడు. ఇదియె భావానుకరణము. ఇట్టి భావానుకరణములు నన్నయభట్టారకుని భారత భాగము ననుసరించి శ్రీనాథుని కృతులలోఁ గ్వాచిత్కముగఁ గానవచ్చును. నాచనసోముని హరివంశమునుండి స్వతంత్రజీవియగు బమ్మెర పోతరాజుసైతమిట్టి భావానుకరణము చేసియున్నటు లీక్రింది పద్యములవలన ద్యోతకము కాఁగలదు.

మ॥ అటఁ జూచున్ హరిఁ జూచుఁ జూచుకములందందం
దుందానకే
సమాలాపకనందబిందుసలిలస్యందంబులం దంబులై
తొరఁగన్ బయ్యెదకొంగు కేలఁ దొలఁగన్ దోర్దో
శరాసారమున్
దరహాసామృతపూరముంగవియుచున్ దిగ్వాసిశిరోవిభాసమున్
ఉత్తరహరివంశము. ప్ర. ఆ.

మ॥ పరుఁ జూచున్ వరుఁ జూచు నొంపనలసివన్ రోష
రాగోదయా
విరతభ్రూకుటి మందహాసములతో వీరంబు
శృంగారమున్
జరగన్ గన్నులఁ గెంపునొప్పుఁ బరఁగన్ జంద్రాస్త్ర
సందోహమున్
సరసాలోకసమూహమున్ జరపుచున్ జంద్రాస్య
హేలాగతిన్
భాగవతము. దశ.

ఇట్టి భావానుకరణములు పోతనామాత్యనకు శ్రీనాథునకు నైకాలమునున్న కవులలోఁ జాలయున్నవి. అల్లసాని పెద్దనకాలమునుండి యిది వ్యవహారములోనికి వచ్చినటులఁ దోఁచుచున్నది.

సీ॥ వ్రేలిమికాదల కన్యకాం బుపూరంబున
నఘమర్షణస్నాన మాచరించి
కాశీఖండము.
సచ్ఛాత్రుఁడగుచు నచ్చలు లేచి యయ్యేట
నఘమర్షణస్నాన మాచరించి
మనుచరిత్రము.
గీ॥ అంగన సంగాతిని జూస్యనరాన్నముస్న
నే విభావసియనుదాన
మార్కండేయపురాణము.

గీ॥ అనఘ మంత్రవిద్యాప్రభావమ్ము ధనను
నను విభావసియంత్రము
మనుచరిత్రము.

ఇట్టి పదానుకరణములు సైతము పెద్దనకృత మనుచరిత్రమున నెక్కుడుగఁ గలవు.

సీ॥ గిరినికుంజములఁ గుంజరపుంజమును శంకఁ
గంఠీరవమ్ములు క్రొత్త నెగయ
భీమఖండము.

సీ॥ ఉరుదరీకుహర సుప్తోత్థ శార్దూలముల్
ఘుర్ఘుర వారి శోణిత శంకఁ ద్రావ
మనుచరిత్రము.

విస్తరముగ నీ యంశములఁ బరిశీలింపఁ దలంతుమేని శ్రీనాథుని గ్రంథములను మనుచరిత్రముఁ జూచిన జాలును. పెద్దన వర్ణనాంశములలో భావానుకరణము గావించెఁ గాని కథాంశమున స్వతంత్రమార్గము నవలంబించినాఁడు. శ్రీనాథుని గ్రంథములాధునిక కవితాలోకమునకు మార్గదర్శకములయ్యెను. శ్రీనాథుని కవిత తలలు త్రోఁకలు విఱిచి వ్రాసికొన్న కవులు గలరు. అట్టివారిలో వీరభద్రవిజయ కర్తయగు పోతయ్య యొకఁడు.

సీ॥ శితికంఠునకును నెచ్చెలికాఁడు గాఁడొకో
యటమటీఁడైన యీయక్షభర్త
యహికంకణునకు మాఁడపకన్నుగాఁడొకో
ప్రాల్మాలునట్టి యీపావకుండు
పురవైరి కపతంపుఁబువ్వుంబుగాఁడొకో
నిర్భాగ్యుడైన యీనీరజారి
గంగాధరునకు లెంకల లెంకగాఁడొకో
పెనుగూళయైన యీయనిమిషేంద్రుఁ

తే॥ గీ॥ డేమిగుడువంగ వచ్చినారిడ్డ విడిచి
హరుని వెలిఁబెట్టినట్టి యీయాగమునకుఁ
బంచవదనుని కను జేవ్రరించె నేని
తత్క్షణమునందఁ దమయాంద్ర తాళ్లు దెగవె॥
కాశీఖండము.

సీ॥ నీలకంఠునకును నెచ్చెలిగాఁడొకో
యటమటీఁడైన యీయంబుజాక్షుఁ
డహికంకణునకు మాఁడపకన్నుగాఁడొకో
ప్రోలుమాలినయట్టి పావకుండు

గంగాధరునకు సంగడికాఁడుగాఁడొకో
పెనుగూళయైన యీయనిమిషపతి
పురవైరికిని దలపువ్వుంబుగాఁడొకో
నిర్భాగ్యుడైన యీనీరజారి

తే॥ గీ॥ యేమి గుడువంగ వచ్చితి రిందు మీరు
తాముపాలించునట్టి లోకముల విడచి
పంచవదనుని కనుజేగురించెనేని
తత్క్షణంబునఁ దమయాంద్ర త్రాడు దెగదె॥
వీరభద్రవిజయము.

ఇట్టి భావానుకరణము లతిశయించిన యాధునిక కవుల గ్రంథములయందు రసికలోకమునకుఁ గ్రమముగా విలువ తగ్గనది. భావానుకరణముకంటె భావచౌర్యము తుచ్ఛమైనది. పై నుదాహరించినవి గాదు తెగలనుఁ జేరినవైయున్నవి. ఆధునిక కవులు పూర్వగ్రంథముల లోని సారమంతయుఁ దమ సొంత మాటలలోఁ జెప్పికొనినది విశేషించి వసుచరిత్రమునకు దరువాతయనుట నిశ్చయము. వసుచరిత్రము తరువాత జనించిన పుస్తకముల న్నీ భావదాస్యమునకు లోఁబడని గ్రంథములు తక్కువ. కవుల యాత్మస్వతంత్రము నశించిన కాలమాధునిక ప్రబంధయుగమె. ఈ యూహ సాధింప గ్రంథ దృష్టాంతరములఁ జూపుచున్నారము.

చ॥ అటచని కాంచె భూమిసురుఁ డంబరచుంబి
శిరస్సరత్ ఝురీ
పటల ముహుర్ముహుర్లుఠ దభంగ మృదంగ తరంగ నిస్వన
స్ఫుటపథ నానురూప పరిఫుల్ల కలాపి కలాపజాలముం
గటక చరత్కరేణుకర కంపిత సాలముఁ శీతశైలమున్॥
మనుచరిత్రము.

కవిరాజవిరాజితము.

అటుగని యొక్క పటుండ దగ్రతలంబున నంబరచుంబి
శిరస్తటినీ
పటల ముహుర్లుఠదద్భుత తరంగద భంగ తరంగమృ
దంగరవో
త్కటనటనోద్యద ఖండ శిఖండ శిఖావలముం
వికటప్రకటో
ద్భట కపికుంజర ఝంకృతపుంజ లతాకులముం
హిమాచలముం॥
విష్ణుమిత్రోపాఖ్యానము.

విష్ణుమిత్రోపాఖ్యానము కంటె మనుచరిత్రమె పూర్వమను విషయ మీకవి జీవితమువలన ద్యోతకము కాఁ గలదు.

చ॥ కమలదళాక్షు భక్తులకు గాఢభవార్ణవమింకఁ బంటియౌ
రమణఁ గటిప్రలంబకరఁ గాంచెడి రాముఁడె సర్వదైవతో
త్తముఁ డనిచాటుచుండెడి విధంబున దక్షిణపాణి నెత్తి యౌ
ల్యమును బ్రతాపముం దనర రాయసమీరకుమారుఁ
గొల్చెదన్॥

చంద్రభాను చరిత్రము.

మ॥ అలఘు శ్రీరఘురామ నామభజనవ్యాలీనచిత్తా సమా
కలితస్వాంతులకున్ భవాబ్ధి కటిదఘ్నంబంచు
సూచింపఁడా
పలికె లెత్తి ద్వితీయ హస్తమునఁ జేఁ బాటింపు మోక్షంబుటం
చులిలిం దెల్పఁ జెలంగు కేసరి తనూజుం డిచ్చు విస్తారముల్
విజయనందనవిలాసము

చంద్రభాను చరిత్రము రచింపఁబడిన తరువాత నూట యేఁబది సంవత్సరములకు విజయనందన విలాసము రచింపఁబడియుండును.

సీ॥ మగని ప్రక్కనెయుండి తగఁ జేరి జోకొట్టి
మోసపుచ్చనిదేటి ముద్దరాలు
పసులగోడలనైన పసుధ నిచ్చనలేక
యెక్కనేనిదేటి యెమ్మెలాడి
తలవరుల్ గనుఁగొన్నఁ దప్పనొప్పుఘటించి
బొంకనేరనిదేటి పువ్వుఁబోఁడి
కొరలు గద్దింపఁ గల్లరి వార్త నిజముగా
నిర్వహింపనిదేటి నీటుగత్తె

తే॥ గీ॥ అత్తమామలు గృహకర్తలగుచు మెలఁగ
నట్టి పూర్వులవెల్ల నోరదమిగదిమి
పొంచి యుపనాథతోఁడఁ గ్రీడించి విడిచి
చిక్కటికి దక్కకొననిదే సరసురాలు!

సీ॥ కోటగోడలనైన నీటుగా నెగఁబ్రాకి
దాటిపోవనిదేటి తలిరుఁబోఁడి
ఘుమఘుమారావకృతితోడ ఘోషించు నదులైన
నీదిపోవనిదేటి యెమ్మెలాడి
తలమీఁది తప్పు నొక్కనిమీఁద నిజముగాఁ
బెట్టనేనిదేటి బిసరుహాక్షి
తప్పుచేసెఁ దనజాడఁ దగఁగని పెట్టిన
నిర్వహింపనిదేటి నీటుగత్తె

తే॥ గీ॥ తలవరులు గన్నచో తెన తాల్మిఁబూని
బొంక [illegible] బొంకుగాఁ
నెంచి యుపనాథతోఁడఁ గ్రీడించి విడిచి
చిక్కటికిఁ జేరదనియేటి సరసురాలు!
హంసవింశతి,

సాధారణముగ నాంధ్ర కావ్యములన్నియు వసుచరిత్రము వనుచరిత్రమును గాంచిన నిట్టి యనుకరణ రీతులఁ జేరినే వ్రాయఁబడినవి. కావున నాధునిక ప్రబంధరీతిగ మనము దీనిఁ బ్రథమభాషలోఁ గొందఱు పాశ్చాత్యవిద్యానాగరకులాక్షేపించిరి. స్వతంత్రభావములు లేని కవిని దపనీయముకాదు. కవులు మనోహరమగు భావములు ఛందోబద్ధముఁ గావించినప్పుడు గణయతులుగాని [illegible] యనుచులు నుల్లంఘించుటమాత్రమున గణనీయులుగారు. భావానుకరణముఁ గూర్చి ప్రత్యేకించి యొకపుస్తకము వ్రాయవచ్చును. అనుకరణాభ్యాసము మిగుల తుచ్ఛమైనది. ఆత్మస్వాతంత్ర్యముచేఁ గల నిలువనెఱుంగని దుర్బలులగు కవులుపోవు దుష్పథమేయిది. వసుచరిత్రయను కనుకరణముగ కవిరాజ మనోరంజనము శశాంకవిజయము చంద్రికాపరిణయము లోనగు గ్రంథము లెన్నియో బయలు వెడలినవి. ఈ ప్రతిబింబ కావ్యములు మాతృక యంత యానంద జనకములుగ లేవు. ఏ ప్రబంధమునైనఁ దీసికొనుఁడు. అనుకరణ భాగము మాతృకకెన్నియో రెట్లు తీసిపోవునటుట యథార్థము. స్వతంత్ర పద్యములలోఁ గల ధారాశయము భావప్రచురణము ధారామార్దవము. తలఁచిచూచినచో అనుకరణపద్యములలోఁ గానరానిమాట సత్యము. ప్రకృతులలో భేదమున్నట్లు లఁగి వృత్తశైలులలో భావములలో నైతము మార్పుండును. కేవలమైనికరాజకీయమార్గావలంబియగు నన్నయ భావములకు వీరమూర్తియగు తిక్కనభావములకు భోగశాలియగు గణపవరపు వేంకటకవి భావములకుఁ జాల వ్యత్యాసములు గలవు. పరిస్థితులఁ బట్టి భావములు జనించు ఆనరణము నడచుచుండును. కేవల యనుకరణపరుఁడు సంగీతకౌశలుడు నగు భట్టుమూర్తి భావములు [illegible] శుద్ధికలిగి గాన ప్రాచీన్యములేని కవి యనుకరించిన నవహాసపాత్రుఁడగును. గణపవరపు వేంకటకవి వ్రాసిన ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాసము. ఇందు మహా దైశ్వర్యశాలి యని గ్రంథమువలన దెలియును. ఇతర చింత లనిని నాశించు మార్గము లేదు. కావున నె సహజమగు గర్వాపితలోచి ప్రకృతితో [illegible] యనొక్కన తలన గశపెను. దానినే యనుకరింపఁ బూనుఁడు. ఆ అనుకరణ మొనరించునకవి దగ్గము కథాగిహారముల నెట్లు నిర్బంధితుఁడగునో బోధ కాగలదు. స్వాతి స్నానము ప్రవాహమెటుల గమించునో యటులె కవి వను సూడనేర్పుగ జననియుడలయును. [illegible]

గుణదోషములు వ్యక్తములు కాజాలవు. అనుకరణాభ్యాసమున మన్ననైన కవులు స్వతంత్రమార్గమున బోజాలరనుట సత్యము. భావానుకరణమున నాంధ్రకవు లేగిన మార్గము దిఙ్మాత్రము నుదాహరించితిమి. యుక్తాయుక్తములు ఒర్చి చూడుము. ముందుసంచికలో గ్రంథానుకరణమును గూర్చి వ్రాయుచున్నారము.

(శ్రీ శేషాద్రి రమణకవులు.)

---

# ఐదవ కృష్ణామండల గ్రంథాలయ సభ.

పెదకళ్లేపల్లి (28-5-20)

## ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీయుత కొల్లూరి కోదండ రామయ్యగారి స్వాగతోపన్యాసము. :—

కృష్ణామండలమున నీ పెదకళ్లేపల్లి గ్రామము కదళీపురమను నామాంతరము గలిగి కృష్ణాతీరమందున్న ఉభయరామేశ్వర ఉభయమల్లేశ్వర ఉభయ నాగేశ్వరాది పుణ్యక్షేత్రములలో నాగేశ్వరక్షేత్రమై ఉత్తరాభిముఖముగ ప్రవహించిన కృష్ణవలన దక్షిణకాశి యని ప్రసిద్ధిగాంచి ప్రతి సంవత్సరము మహాశివరాత్రికి వేనవేలుగ తీర్థయాత్రికుల వలన సేవింపబడునదై యుండుటను — యిట్టి గ్రామమున ఈ సభాసమావేశము జరుగుట గొప్ప విశేషమనియే చెప్పవలెను. ఇట్టి మారుమూలనున్న యీ గ్రామమునకు శ్రమయని తలచక తామందరును విచ్చేసినందులకు సన్మాన సంఘపక్షమున నేనిదె మీ కందరికి మనఃపూర్వకముగ స్వాగతము నొసగుచున్నాను.

అజ్ఞానాంధకారమున మునిగి యున్న జనసామాన్యము మనదేశమం దుండిన మతాంతరులు కొందరు స్వమతభూషణము పరమతదూషణము చేసె మహోపకారముగ జేయుచున్నారు. మనదేశమున మన మతమునకిది యొక గొప్ప యరిష్టము. అందువలన సంఘమునకు గొప్ప ఒంపేరిత. ఇట్టి లోపములను తొలగించుటలో గ్రంథాలయోద్యమము మొక గొప్ప సాధనమని నానమ్మకము గనుక దీనిని క్రమముగ నుపయోగించు మార్గములు అనుభవశాలురైన మీరలు కని పెట్టుదురు గాక యని యెంచెద. గ్రంథాలయములకు నవి రాజపోషణమును ధనవంతుల ఆదరణయును, ప్రజ్య ముగ గలిగి స్వాతంత్ర్యముగ పుస్తకపఠనములు అందరు బాలురకు నుండవలెను. ఈయుద్యమము యొక్క ముఖ్యోద్దేశము జనసామాన్యమునకు జ్ఞానబోధ చేయుటయే, ఇదె మన హిందూదేశమునకు క్రొత్తగాదు. లోకములో ప్రథమాచార్యుడు ద్వైతాద్వైతసంశయ జ్ఞానసంపన్నుడై యుండుటకు మున్నుగ దా" అనెడి విలంబముతో శిష్యుని సారథి మా శ్రీరామ ధర్మ గ్రంథాలయమునకు బంధముగ నొక రాత్రి పాఠశాల స్థాపింపబడినది. కర్షకులయందు పనిపాటల వలన జీవించు వారికి రాత్రి ఉచితముగ విద్య నేర్పుట యుక్తమనియు అందువలన ప్రజాసామాన్యమునకు లభ్యమైన విద్యాసంస్థలై జ్ఞానాభివృద్ధి కలిగెగుం దరనియు తలచితిమి. ఎంత ఖర్చు భరించి ఎన్ని సౌకర్యములు గలుగ చేసినను నిర్బంధము లేనందువలన పిల్లలను వెదకి వారిని బ్రతిమాలి ఒడికి తెచ్చి చదువు చెప్పవలసి వచ్చుచున్నది. అందువలన పాఠశాలల కగు ఖర్చులు భరించుట విద్య నేర్పుట అను రెండు పనులకంటె పిల్లలను బ్రతిమాలి ఒడికి తీసుకొని వచ్చుట మిక్కిలి కష్టముగ నుంచుచున్నది. కీర్తిశేషులగు ఘోఖ్లే మహాశయుడు ప్రయత్నించిన నిర్బంధ విద్యావిధానము అమలులోనికి వచ్చువరకు మన గతి యింతేయని చెప్పవచ్చును. సత్పురుషులు నాటిన సద్బీజములు అంకురించి వృక్షములై ఫలింపక మానవు గావున మనము నిరుత్సాహ మందవలసిన పనిలేదు.

ప్రాథమిక విద్య నేర్చుకొని జ్ఞానమును సంపాదించుకొనుటకు బోధకులును గ్రంథములును ఆసక్తిగల శిష్యులును ఉండవలెను. బోధకగురువు లుండేకను యహా గ్రంథపఠనమునకు గాని జ్ఞానవిశేషము గలుగదు. గ్రంథములు ద్రవ్యసాధ్యములు గావున మన గ్రంథాలయములకు ధనవంతుల సహాయము మెండుగ కావలెను.

అప్పుడుగాని మన గ్రంథాలయములు సజీవములు కానేరవు. ఇప్పుడును ప్రతిసాలును ఇట్టి సభలలో చర్చించుట కన్న కార్యకర్తలు పనిచేసి కొన్నిటి నైన కొంచెమైన సాఫల్యము చేయగలిగిన యెడల ధన్యులమని తలంపవచ్చును. ఇంకను మన వలన కానిసాగునా యని సంశయింప నక్కఱ లేదు. మనము చేయగలిగిన వంతవఱకు యత్నము చేసిన కొఱతను మన సంతతి వారు పూర్తి చేయుదురు. కావున మనము నిరుత్సాహముతో నూరకుండ నక్కఱ లేదు. అది పురుష లక్షణము కాదు. మాతృ భాషా మూలమున విద్య నభ్యసించినచో బుద్ధి స్వాతంత్ర్యము గలిగి నూతనవిషయముల కనిపెట నవకాశము గలుగుననియు కొంతకాలముగా అన్యభాషాభ్యాసము వలన గ్రహణ శక్తి గల తెలివి కాలము వ్యర్థముగా గడచుట చేసి నైసర్గిక తెలివి గోల్పోవుచున్నారనియు పెద్దల యభిప్రాయము. కనుక మన స్వదేశ విద్యయు ఉత్తమ విద్యయు గూడ దేశభాషలందు చెప్పుట యెక్కుడు అవసరము.

విద్యార్థులకు ఉద్యోగము కొఱకే యను భావము మారవలెను. ఇప్పటి విద్యలనగా జాతీయకళా, పారిశ్రామిక విద్యలు నైయున్నవి. ఇందు వలన ద్రవ్య మాత్రమే గాక స్వతంత్ర జీవనము కలుగ జేయు నట్టి వృత్తియును, ఉద్యమము గనుక జీవనోపాధికి వెదక వలసిన యక్కఱ యుండదు.

ప్రస్తుతము మద్రాసు గ్రంథాలయముల యందైన బాలశాఖలు క్రీడా శాఖలు ప్రదర్శన శాఖలు మొదలగునవి కూడ నున్నవి. క్రమేణ వాటిని చిన్న చిన్న గ్రంథాలయములకు కూడ వ్యాపింప జేయవలెను. ప్రస్తుతము ననుసరించియు, వీలును బట్టియు సాధ్యమగునన్ని శాఖలను ప్రతి సామాన్య గ్రంథాలయమునందు స్థాపించుట యుక్తము. ఆ గ్రంథముల వివరము పట్టిక ప్రచురించి బయటను, గ్రంథాలయమునందు ఏయే గ్రంథములున్నవి, తెలియుటయు అవశ్యకము.

గ్రామసంచారము చేయుచుట, గ్రామములందలి చిత్తరువులు శాసనాదులను చేర్చుట, ప్రాచీనగ్రంథములు సేకరించుట గ్రంథాలయముల కర్తవ్యములు. ఇంకను పురాణ ప్రవచనము హరికథలు మొదలగు వానిమూలమున గ్రామ ప్రజలను సమావేశపఱచి వారికి తెలుగు నాటకములు మొదలగునవి, జనసామాన్య మందలి

విద్యాభ్యాసకు, జ్ఞానాభివృద్ధి పెంపొందించుట, సంఘలాభములను గుర్తింపగ జేసి, స్వయంకృషిచే ప్రయత్నించి సాగించుకొనుచేయుట మొదలగు ననేకవిషయములు గ్రంథాలయకర్తవ్యములై యున్నవి. నేను ప్రస్తుత ముపహరించినవి యింకను చాలవిషయము లుండవచ్చును. ఈవిషయములలో మన గ్రంథాలయము తెలిసికొని పని చేయుచున్నదియు వర్తించి లోపములు సంస్కరించుకొనుటకు ఇట్టి సమావేశములు మిగుల ననుకూలములు, కావున మనకందరకు మార్గదర్శకులును గ్రంథాలయోద్యమ వ్యాప్తికి నెంతయో కృషిచేయువారునగు మన సూరి వెంకట నరసింహ శాస్త్రిగారును యింకను పెద్దలు మహానుభావులగు యీసభ్యులును గ్రంథాలయ ప్రతినిధులు వివిధ విషయముల నెఱుకపఱచి నిర్ధారణచేయుదురుగాక యని ప్రార్థించుచున్నాను.

కృష్ణామండలమునందలి మొత్తము గ్రంథాలయముల సంఖ్య 150 లో నా చిన్న తాలూకాలో నున్న గ్రంథాలయములు:— సుమారు 1000 గ్రంథములుగల భట్లపెనుమర్రు గ్రామమునందలి గ్రంథాలయమొకటి. సుమారు 500 గ్రంథములుగల శ్రీ రామకృష్ణ గ్రంథాలయము, 300 గ్రంథములుగల వివేకానందగ్రంథాలయము ఈ రెండు మోపిదేవి గ్రంథాలయములు. 500 గ్రంథములు గల ఘంటసాల యందలి గ్రంథాలయమొకటి, మాత్రము కొంచెము మంచిస్థితిలో నున్నవి. ఒక్కొక్కటి 100 గ్రంథములకు పైగానున్నవి నాలుగు యున్నప్పటికిని, పేరుకు స్థాపితమై యున్నవి కొన్ని సాగింపబడినవి. వీనికి ఉత్సాహవంతులు కార్య నిర్వాహకులగు కార్యదర్శులు లేకగాని, వారికి తగు తోడ్పాటు లేకయో ప్రచారము చేయకనో, మరి యేకారణమునకోగాని వృద్ధిలోనికి లేవు. అనేక గ్రామములలోను ధనవంతులు ఉదారమనస్కులు లేకపోలేరు. కాని యీ యుద్యమమునందు వారుపేక్షాభావమును బూనియుందురు. వారి యుపేక్షను పెద్దల సలహాలనైన మార్చుకొందురేమో ?

ఈ తాలూకాయందు యూనియనులుగా నున్న అవనిగడ్డ చల్లపల్లి కాజ మొదలగు పెద్ద గ్రామము లందు సహితము గ్రంథాలయములు లేనేలేవు. 100కి మించిన గ్రామములు గల మా తాలూకాలో ఒక చేతి వ్రేళ్ల మీద లెక్కపెట్టిన 5 గ్రామములలో గ్రంథాలయము లుండి యుండవచ్చును. నా మాట ప్రతినిధి [illegible] గ్రంథాలయోద్యమము వా[illegible] [illegible]క వసరము.

వస్తుతః యిట్టి గ్రంథాలయములు స్థాపించుట కన్న నిర్వహించుట కష్టము. చందాల నిచ్చిన పాఠకులు రారు. పాఠకులు రానిది పని సున్న. నూతనములలో ఇంగ్లీషు గ్రంథములు నిగ్గుకొను వారి కడ నుండి కొంత చందాను వసూలు చేయుట లేని యెడల నూతన గ్రంథ సంపాదన మెట్లుండ గలదు? చదువ గల చేతులలో నలిగిన పుస్తకముల అట్టలు బాగు చేయించుట కైన ధనవ్యయమైన పూడదగలదు గదా! ఇంక యిట్టి సంగతులను సాంఘికులందరు చందాల నిచ్చుట కంగీకరింపవలెను. అట్టి చందాలను వసూలు చేయు గురు భార్యలతో పోల్చిన యెడల చెప్పవలసి యున్నది.

నూతన గ్రంథ సంపాదనము, ప్రత్యేక భవన నిర్మాణము, యితర పరికర సంపాదనము, మొదలగు వానికి ధనవంతుల సహాయము గాని, రాజపోషణము గాని స్థిర వసతులు గాని ఏర్పరచిననే తప్ప నిర్విఘ్నముగ కొనసాగ నేరవు. ఈ సంగతులన్నియు అందరికి తెలిసిన వైయున్నను, అల్పజ్ఞుడనగు నేను యింతకన్న చెప్పుటకు తోచక యివే వెనుక ప్రకటపరచుకొనుచున్నాను.

గ్రంథాలయోద్యమము నందు చాలా వెనుక పడి యున్న మా తాలూకా వాసులు యింక దమిత వాత్సల్యముంచి తామందరు నగు ప్రబోధము గావించెదరనియు వివిధ సంఘముల నుండి మాకు మన తలంచక యింత కొరకై యిట్టి సేవించిన ప్రతినిధుల యెడల సన్మాన సంఘము వారి వలన కలిగిన లోపములను మన్నింపుడనియు సంఘము పక్షమున మిక్కిలి వేడికొనుచు, సభ జయప్రదముగ జరుగుటకుల భగవంతుడను గ్రహించు గాక యని ప్రార్థింపుచు నింతటితో విరమించుచున్నాను.

# శ్రీ శబ్దానుశాసనాంధ్రభాషామందిరము, ఓరంగల్లు (నైజాం.)

ఈ మందిరము యొక్క ద్వితీయ వార్షికోత్సవము తేది 31—10—1920 న సాయంకాలము నాలుగు గంటలకు నిజాంపేట్టి మిడిలుస్కూలు హాలులో శ్రీగారి ఆలీ జనాబునా! ఆగా అసీజు ఖాను సాహెబు బి, ఏ. (డెప్యూటీ యిన్స్పెక్టరు ఆఫ్ స్కూల్సు) గారి యాధిపత్యమున జయప్రదముగా జరిగెను, ఆరంభమున దీక్షా ప్రార్థనము సలుపబడెను. పిమ్మట సంయుక్త కార్యదర్శిగారి వలన స్వాగతోపన్యాసము చదువబడెను. పిమ్మట కార్యక్రమమంతయు తెలుగు, ఉర్దూ, ఆంగ్లేయ భాషలలో జరిగెను. సభకు పట్టణమునుండి, రాజకీయ ద్యోగములను చెందిన అధికారులు, వర్తకులు, ఇతర పౌరులు సుమారు 5 వందల మంది విచ్చేసిరి. ఇచ్చట పాఠశాలాధికారులగు శ్రీయుత రాయ్ నరసింహారావు బి. ఏ. గారును, జిల్లామున్సిఫ్ గారు, డిస్ట్రిక్టు ఇన్స్పెక్టరు ఆఫ్ స్కూల్సు గారును విచ్చేసి, ఈ యుద్యమమును గురించి మనసార సంపూర్ణ సంతుష్టులై ... స్వీకరించిరి. పిమ్మట సభ జయప్రదముగా ముగిసెను. అగ్రాసనాధిపతి, సభ్యులకు ధన్యవాద ... జేసి, తాంబూలాదుల ...

రిపోర్టు ముఖ్యవిషయములు.

1. గ్రంథములు సంఖ్య. 1131 వివిధపత్రికల సంఖ్య 8 పాఠకులు- 4 రు. 1 వ తరగతి సభ్యులు—17 2 వ తరగతి సభ్యులు- 19. 3 వ తరగతి—82, 4 వ తరగతి 25.

| | రు. | అ. | పై. |
|---|---|---|---|
| 2. నెల చందాల మొత్తము. | 399 | 2 | 0 |
| ధర్మము — | 100 | 0 | 0 |
| గతించిన సం॥ నిలువ— | 342 | 4 | 0 |
| ఆదాయము. | 841 | 6 | 0 |
| వ్యయము. | 382 | 13 | 9 |
| నిలువ. | 458 | 8 | 3 |

3 నిలయమున కనుదినము వచ్చి చదువుకొను
వారలు 18 (సగటు)

గ్రంథగ్రాహకులు — 3028

ఇట్లు.
హరి బాపయ్యశర్మ,
కార్యదర్శి.

## స్వాగతోపన్యాసము.

బ్రహ్మశ్రీ హరి బాపయ్యశర్మగారివలన చదువబడెను.

పూర్వమొక కాలమున ప్రతాపరుద్ర మహారాజు యొక్క యశఃప్రకాశముచే ప్రకాశించినట్టియు, విద్యానాథాది కవిపుంగవుల కావాసమైనట్టియు, చారిత్ర విషయ బాహుళ్యముచే విలసిల్లినట్టియు, నీవరంగల్లు పట్టణము త్రిలింగదేశమునకు రాజధానియై నానావిధ సంపదలకును, వివిధ విద్యాభ్యాసంగములకును ఆలవాలమై శోభిల్లె. అట్టిశోభాయమానమునకు గారణభూతములగు ప్రాచీన చిహ్నములం బ్రదర్శించుచున్న నీపట్టణంబున కొన్ని సంవత్సరముల క్రిందట విద్యాప్రియులగు కొందరు యువకు లాంధ్ర సారస్వతాభివృద్ధికై యప్పుడప్పుడు సభలచేయుచు చిట్టచివరకీ గ్రంథాలయోద్యమ రూపమున నిజ యుత్సాహమును ఫలవంతముగ జేసిరి.

ప్రస్తుతము భరత ఖండమున నెల్లయెడల వ్యాపించుచున్న నవీనాదర్శములలో నీగ్రంథాలయోద్యమము గూడ నొకటియై దినదినము వాంఛించు వారల కీప్సితార్థముల నొసంగుచున్నది. తదుద్యమము ఘనత వహించిన మన నిజాం రాష్ట్రమునందే ప్రథమమున శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ రూపమున దక్షిణ హైదరాబాదు నగరమున నభివ్యక్తమయ్యె. ఆదినములలో నహంకారవిరహితులును సత్వగుణసంపన్నులును, విద్యాభిజన రక్షకులును, పరోపకారులునగు కీర్తిశేషులైన రావిచెట్టు రంగారావు మున్నగువారు గారి సంతత పరిశ్రమవలన నాభాషానిలయము స్థాపింపబడెను. ఇది 1901 సంవత్సర ప్రాంతమున జరిగిన విషయము. అనంతరము రెండవ భాషానిలయమని చెప్పదగు శ్రీ రాజరాజనరేంద్రాంధ్ర భాషానిలయము మన ఈ పట్టణము యొక్క యొక భాగమగు హనుమకొండయందు కే. తిరుమలరావు బి. ఏ. బి. ఎల్. టి. (ఇప్పుడు ఇనస్పెక్టరు ఆఫ్ స్కూల్సు, ఔరంగాబాదు) గారియు. టి నారాయణాచార్యుల వారి సాంఘిక ప్రయత్నము వలన స్థాపింపబడెను. అటు పిమ్మట సంవత్సరములు గడచిన కొలది ఖమ్మం మెట్టు, ఎల్లుపాలెము, నేలకొండపల్లి, రేమణిచెర్ల, నల్లగొండ, సూర్యాపేట, సికింద్రాబాదు, భద్రాచలము, మున్నగు ప్రదేశములలో గూడ మాతృభాషా ప్రచారక సంఘములు నిలయములు, స్థాపింపబడినవి. ఇందుకు జంటగా మన బ్రిటిషు ఆంధ్ర సోదరులు కొలది సంవత్సరముల నుండి మాత్రమే ఈయుద్యమమును వ్యాప్తిలోనికి దీసికొని వచ్చి మన దేశమున గతించిన 19 సంవత్సరములనుండి జరుగబడుచున్న ప్రయత్నమునకంటె వేయిమడుంగు లధికముగా సలిపి విచిత్రమైన అభివృద్ధికి దెచ్చిరి. వివిధ విజ్ఞాన సముపార్జనమునకు ముఖ్యాధారమని చెప్ప నొప్పు నీగ్రంథాలయోద్యమము మీ యోరుగల్లు పట్టణమున రెండు సంవత్సరముల క్రిందట నిచ్చట సుప్రసిద్ధ న్యాయవాదులును, విద్యాప్రియులునగు మ. రా. శ్రీ తూము రంగయ్య గారును, అకారపు భద్రయ్య గారును, కొండూరి బసవ రాజుగారును, మౌల్వి అలూహుర్ర హమాన్ సాహెబు గారును, మున్నగు పెద్ద మనుష్యులు, కీర్తిశేషులయిన శ్రీ శంకరారాధ్యుల వారి యాజమాన్యమున నాంధ్ర భాషా శాసనులగు నన్నయభట్టారక కవీంద్రుని జ్ఞాపకార్థముగ, శ్రీశబ్దానుశాసనాంధ్ర భాషా మందిర మొకటి స్థాపించిరి. దీని యొక్క ద్వితీయ వార్షికోత్సవ మీవిద్యాశాలా భవన మందు విద్యావినయ సంపన్నులగు ఆలీ జనాబు నవాబ్ అబ్దుల్ ఆజీజు ఖాన్ సాహెబు బి. ఏ. (సదరు మొహతమీమ్ తాలీమాత్) గారి యగ్రాసనాధిపత్యమున జరుగు భాగ్యమును, సభాసదులగు తామెల్లరును నెమ్మలసహానుభూతితో శ్రమయని విచారింపక నిచట మారము విచ్చేసి మాకందర కబ్బజేసిన భాగ్యమును జూడ నిది యంతయు భావిపురోభివృద్ధికి శుభసూచకమని చెప్పవలెను. ఇట్టి శ్రమలకోర్చి మాచిన్ని విన్నపముల నాలకించిన మీ సుశుద్ధ స్వభావము నెంతయు గీర్తించుచు, మీకు మా మనఃపూర్వక స్వాగతవందనముల నర్పించుచున్నారము. ఈమండలము యొక్క ప్రాచీన యశోవైభవమును దలంచుకొనిన యెడల ప్రస్తుతము మన ముద్యమించుచున్న, ఉద్యమము యొక్క పరిమాణము మన కందఱకును ద్యోతకము కాక మానదు. రాష్ట్రమా! ప్రాచీనధార్మిక భావప్రకాశముచే విలసిలునట్టిది. మంచ

లమా! తాపసోత్తమ శరణ్యంబై గోదావరీపవిత్ర సలిల పర్యటనంబునం బునీతంబయి శ్రీ సీతారాముల వర సంచారమునకై పవిత్రంబై యొప్పిన దండకారణ్యాంతర్భాగములు.— పట్టణమా! బోధనగురు మూర్త్యాది విశుద్ధ భక్తులును భగవద్గుణానుసంధానులు నగు మహాకవుల జన్మంబుల కాకరంబు. ఇట్టి పవిత్ర గుణవిశేషంబులచే నొప్పుచుండు నిప్పట్టణంబున మనమందర మొక్కచో గమిగూడి మరియొకసారి ప్రాచీన కవితామాధురీ గరిమంబు నాధునిక భావప్రకాశంబునం గాంచుచున్నాము. గతించిన రెండు సంవత్సరముల నుండి నానావిధ గ్రంథములను దెప్పించి ఉడుత భక్తివంటి మన భాషాసేవను గడంగుచున్నాము. భాషాభివృద్ధియన్నను, దేశాభివృద్ధియన్నను, జ్ఞానాభివృద్ధియన్నను నొకటే. దేనియభివృద్ధికైనను, రాజాదరణముగాని, ప్రజాభిమానము గాని, నిండుగా నుండినచో ప్రకాశించును. ఆంధ్రుల మనకందరకును, నొక ప్రత్యేకభాష యున్నప్పుడు, కాలమును మారుకొలది సంభవించు నవీనభావములు, నట్టి ప్రత్యేక భాషాభివృద్ధికి మూలము నడవవలసి వచ్చును గదా. ఇందువలన మనము మన వాఙ్మయాభివృద్ధికి బ్రయత్నించుట పరమ ధర్మము. అప్పుడే మన జాతియొక్క నిజ స్వరూపము సునాయాసముగ వ్యక్తము కాగలదు. నవ వాఙ్మయాభివృద్ధియందే మన జాతియొక్క సత్త్వ[illegible]నాది గుణంబు లభివ్యక్తమగుచుండును. అప్పుడే జాతియొక్క స్వరూపము గోచరించగు. ఉద్యమము యొక్క ఉద్దేశమెంత మంచిదైనను, సమర్థులును, ప్రజాహితైక జీవన తత్పరులును, నిష్కపటులును, నగు వారిచే నిర్వహింపబడని యెడల నాయుద్యమము కూలి పోవును. ఉద్యమనిర్వాహకులకు, స్వార్థత్యాగము ప్రధమ పరికరంబులు. అట్టి స్వార్థత్యాగుల పట్టుదల వలన సాఫల్యమెంతయు బ్రకాశమానమై, జాతీయ సౌధంబును నిర్మించును. కాబట్టి మన వాఙ్మయాభివృద్ధి యందే మన సర్వవర్తనాదులు వ్యక్తమగుచుండును.

ఇది యటులుండ ప్రస్తుతము మనకుండవలసిన గ్రంథాలయములనియు భాషాభివృద్ధియనియు, నొక్క పెద్దదైన నాటకముగ సారస్వత విషయమునను సంబంధించుచున్నామని యెన్నటికి దలంపజనదు. ప్రాచీన కాలమునందు వాఙ్మయశాఖ లన్నియు, ఏ పర్ణకుటి పరిసరమునవో, ఏ వృక్షచ్ఛాయ యందో, ఏ ఋషియోగుల విహారమో, అనూచానముగ మన పూర్వులవలన సాధింపబడెను. వానియు విద్యలన్నియు జిహ్వాగ్రమునందే నాట్యమాడుచుండెను. కాని, రానురానట్టి సంతతి క్షీణించుచు విద్యలు గ్రంథస్థమై పోయెను. కాలవిశేషములచే నట్టి గ్రంథములన్నియు, మనకు మనదేశమున లభింపక వానిని, అమెరికా, జర్మని, దేశములలోని గ్రంథాలయములయందు, పరిశోధించి తెప్పించుకొనవలసి వచ్చె. ఇంతకన్న జాలికరమగు విషయము మరియొకటి లేదు. మన వేదాంతము, మన తర్కము, మన శిల్పము, మన చరిత్ర, సముద్రము నావలనుండి మనకు దిగుమతి కావలసిన యోగము పట్టినది. ఇట్టి యసందర్భములను గమనించియే భరతఖండమున గల దేశాల నిజమైన విద్వాంసులు స్వభాషాభివృద్ధికై గ్రంథాలయముల స్థాపించుచు నీయుద్యమమును దేశమంతటను, సమాన వ్యాప్తిని గాంచుటకు, అఖిల భారత గ్రంథాలయ సభలు కూడ హిందూదేశమందలి ముఖ్యపట్టణములయందు, జరుగునట్లు నేర్పాటు గావించిరి. ఈ నూతన ప్రకాశమందే, రంగూన్, కాశీ, బొంబాయి, కలకత్తా మున్నగు ప్రదేశములయందు గల ఆంధ్రసోదరులుగూడ తమ సాంప్రదాయములను గాపాడుకొను నిమిత్తము, స్వభాషా ప్రచారక సంఘములను స్థాపించుచున్నారు. మన ఆంగ్లేయ విద్యాధికులు సహితము, ఆంగ్లేయ భాషయందలి సూక్ష్మము, చారిత్రిక, ఆర్థిక, శాస్త్రీయ, నవలా గ్రంథములను మాతృభాషయందుగూడ, ననువదించి యేదియో భాషాసేవ నేయుచున్నారు. ఈ దేశభాషల యభివృద్ధికి ప్రభుత్వము పూర్వకాలము తమ ప్రజలను నుంచి [illegible] వచ్చుటకు ప్రయత్నించు దయగాసిన ఘనత వహించిన మన నిజాం రాష్ట్రాధీశులును, తరువాత బరోడా మహారాజుగారును, నెంతయు వంద్యులు. మన నిజాం దేశమందు సర్వకళాశాల విద్యలయందు బాలుర శీఘ్రముగ నవగాహన గలుగుటకు, జ్ఞానము సర్వము లభించుటకును, దేశభాషా విశ్వవిద్యాలయ మిచ్చటి ప్రజలకు, ప్రసాదింపబడిన సంగతి యెల్లరకును దెల్లంబే. సంపూర్ణ విశ్వవిద్యాలయమునకు దేశభాషలలో గ్రంథములు సిద్ధముచేయుటకు వేలకొలది రూప్యములను వెచ్చించి భాషాంతరీకరణ సంఘమును స్థాపించిరి. దేశాభివృద్ధికి రాజాదరణము క్రియాపూర్వకముగ మన దేశమున మన రాజుగారి యనుగ్రహమువలన లభించుటయేగాయా, భావియభివృద్ధికి మూలకారణమై యొప్పియున్నది. కాబట్టి దేశములో ప్రజలందరును గూడ విరివిగ గ్రంథాలయములు స్థాపింపబడవలెను. ఉత్కృష్ట జాతీయ పరిజ్ఞానమును కలుగుటకనుకూలముగ నుండు గ్రంథములు గూడ నేకరింపవలయును. గ్రంథాలయములయందు సచిత్రమైన పత్రికలు, నూతన కథలును, చారిత్రక, కవితా, విషయములు గల చిత్రములు, విద్యార్థులకు పూర్వ సంబంధమైన చిత్రములు గలుపబడవలెను. విద్యార్థులకై ఏ వ్యాసములును, ఉపకారముగ నుండవలెను. మన దేశమున కొన్ని సంవత్సరములనుండి

సాహిత్య క్షేత్రమున నమూల్యబీజములు, విత్తబడుటలేక ఈ విషయమున మిక్కిలి శ్రద్ధగా పాటుబడినవారు కీర్తిశేషులైన, పూండ్ల రామకృష్ణయ్యగారును, కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రులవారునై యుండిరి. అట్టిగ్రంథములు తిరిగి దేశమును వెలయింపకయో, లేక, ఉండి ఉపేక్షించుటవలనో, ఏకారణములవలననో విస్మృతము లాంధ్రమున నాశిపోయినవి. ఇప్పుడు నిశ్చయముగా ప్రచురింపబడునాటకములు, నవలలు, మఱియు ననేకచిల్లరగ్రంథములు వచ్చి కుప్పలై ఆంధ్రసాహిత్యముయొక్క నిజస్వరూపమును మఱుగుపఱచుచున్నవి. దీనికి తోడు మన యాంధ్రమునందలి కొందఱు పత్రికాధిపతులు నూతన గ్రంథకర్తలు గ్రంథములు బంపుకొనినయెడల, వానిని యుదాసీనముగ జూచుచున్నారు. కాని లాభకరమైన విమర్శనము చేయకున్నారు. ఆంధ్రభాషాభివృద్ధికై నూతనమార్గములను జూపిన కీర్తిశేషులైన రాజా వీరేశలింగంగారి శతాధిక గ్రంథములు, వేంకటరాయశాస్త్రులవారి ఆంధ్రీకృత సంస్కృతకావ్య నాటకములు, విజ్ఞాన చంద్రికాది వివిధమండలముల యాధునాతన శాస్త్రీయ, భాషాంతరీకరణములు, మున్నగునవి యున్నను, నాంధ్రభాషావనమునకు యమూల్యభూషణములని వేఱె చెప్పనక్కఱలేదు. భాషాభివృద్ధికి వివిధమార్గములను జెప్పనొప్పు గ్రంథాలయములు, వార్తాపత్రికలు, మున్నగునవి, దేశమునందలి విద్యాధికులగు విద్వాంసుల యాదరణమునకు నిరీక్షించుచున్నవి. పెక్కు ఉద్యమములు ధనాధారములులేక, యనాథము లగుచున్నవి. ప్రతి గ్రంథాలయమునకును కొంత శాశ్వతమూలధన ముండినయెడల, చిరకాలము సాగును. కాబట్టి ఉదారపురుషులగు భాగ్యవంతులవ ముఖ్యముగా తమ ద్రవ్యమును నిట్టి కార్యములయందు వినియోగించుటద్వారా పవిత్రపఱచు నవకూర్చినయెడల దేశముయొక్క భాగ్యోదయ మిప్పుడే యగును. మన సంస్థానాధీశులకు, త్యాగ మెంతయు ముఖ్యాలంకారము. పిపీలికోదర జలంబులను జలవాహంబునవలె సమస్త విత్తంబునకు, త్యాగమే గమ్యస్థానమని పెద్దలు చెప్పెదరు. ప్రస్తుత కాలమందొక్కొ పాశ్చాత్యోద్యమములు దేశమునందలి యుదార పురుషులవలన నెరవేరవలెను. మన రాష్ట్రమునందు స్థాపింపబడిన నిలయములలో నేవో రెండు మూడు తప్ప తక్కిన వన్నియు నశించునటు లున్నవి. ప్రజాభిమానముగాని రాజాభిమానముగాని యున్నయెడల అవి బాగుపడగలవని మాయాశయము.

చూడుడు! దేశరాజ్యమునకు సంబంధించి తెనుగు వ్యవహారింపబడు 11 జిల్లాలయందు గల మన యాంధ్ర సోదరులెట్టి తీవ్రోత్సాహముతో గ్రంథాలయోద్యమమును జయప్రదముగా సాగించిరో. విజయవాడపట్టణమున శుక్లపక్షకౌముదింబోలి వెల్గు శ్రీరామమోహన పుస్తకభాండాగారము మరి, శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారి స్వార్థపరిత్యాగ శూరత్వమును దిలకించిన మేని మన మేమిచేయవలయునో బోధ కాగలదు.

సోదరులారా!

ఈ ద్వితీయ వార్షికోత్సవ సందర్భమున తమకిందఱకును శ్రమయిచ్చి, తమ యమూల్యమైన కాలమును కొల్లడీలుగ జేసినందులకు సోదరవాత్సల్యముతో మమ్ము క్షమింపగలరని విశ్వసించుచున్నారము. మనదేశమునందిట్టి గ్రంథాలయోద్యమమును, విద్వాంసులును, ధనాధికులును, అనుగ్రహాతిశయముచే, దినదినాభివృద్ధిగ ప్రజలకును, అందు ముఖ్యముగా భావిజాత్యభివృద్ధికి హేతుభూతులగు బాల, బాలికలకు నత్యంత ఫలదాయకముగ నొనరించుటకును, పరమేశ్వరుని ప్రార్థించుచు నింతటితో విరమించుచున్నాము.

# శ్రీ జయలక్ష్మీ సమాజము

## శ్రీ కృష్ణ దేవరాయల ధర్మపుస్తకనిలయము, చివ్వాడ, చిత్తూరుజిల్లా.

### ద్వితీయ వార్షిక నివేదనము.

1919-20.

ఆంధ్ర భాషాభిమానులును దయామయులును, నగు శ్రీయుతులు. బి. మునుస్వామి నాయుడు గారు. బి. ఎ. బి, ఎల్. (చిత్తూరు) వీరి యాజమాన్యమున 21-3-21 తేదీన చివ్వాడ గ్రామమున జరిగిన యీ గ్రంథాలయ ద్వితీయ వార్షిక మహోత్సవ సందర్భమున గ్రంథాలయ కార్యదర్శి చే చదువ బడిన కార్య నివేదికము.

ఈ గ్రంథాలయము పుష్ప లతవలె తొలుదొల్త మాతృ భాషాభిమానులగును యగు ఒక రిద్దరు యువకులచే 1917 వ సం॥ ఆగష్టు నెల 30 తేదిగుడు వాసరమున మొలకలెత్తి మెల్లన చిగిర్చి గ్రంథ రాజములను, సుమచయంబులతో వికసిల్లి ప్రజలయభివృద్ధి కాకరమై యీనాటికి తృతీయ వర్ష ప్రాయమై యలరారుచు దిన దినాభివృద్ధి జెందె ఫలదాయక మగునని సూచించుచున్నది. ఈ నిలయస్థాపనకు కారణము భాషాభి వృద్ధికి, విద్యాభివృద్ధికి తోడుపడుటకు యని వేరుగ చెప్ప నక్కర యుండదు. భాషాభి వృద్ధి గావలెనన్న ఉద్గ్రంథ రాజ పఠన మునకవలయును. అదియే ముఖ్యతమము. అమూల్య గ్రంథ రాజములు విరివిగ సేకరించి యుంకను తోడు పడగంకణము గట్టి కొని యున్నారము. మా కార్యభారమంతయు మాపోషకాది కార్య నిర్వాహకుల యొక్కయు, తదితర దేశీయుల యొక్కయు, ఉత్సాహ సహాయము మీద నాధార పడి యున్నది, ఇంక మా ద్వితీయ వత్సరపు చర్యను సంక్షేపముగ నుడివి విమర్శనా లక్షణమును దేశ భక్తులగు నాంధ్ర మహాజనులకు వదలి వేయు చున్నారము.

సభ్యుల సంఖ్య ఈనిలయమున ప్రథమమున ముగ్గురితో ప్రారంభించి ప్రస్తుతము పదుగురితో బరగుచున్నది. గాని గ్రామ ప్రజలు భాషాభిమానులై విశేషముగ సభ్యత్వము వహించి సహకారు లగుదురని విన్నవించు చున్నాము.

సభలు:— 1919—20 సంవత్సరములందు అధ్యక్షులు, కార్యదర్శులు మొదలగు కార్యనిర్వాహకసభ్యుల నెన్నుకొనుటకును, ప్రదోప యోగము కొరకును 16 సామాన్య సభలు గావింప బడెను. గ్రంథాలయాభి వృద్ధిని గూర్చి చర్చించుటకును కొన్ని సమావేశములు గావింప బడెను.

జయంత్యుత్సవములు :— భాషాసేవను ముఖ్యము దేశసేవ దేశ సేవను ననుకరణము దేశనాయక సేవయే యని దలచి భారత దేశ బాంధవుడును, భారత దేశౌన్నత్యమును నిలుప బెట్టు కర్తవ్యమునకును బలవత్ప్రవాసముల ననుభవించి నట్టియు, స్వరాజ్యాందోళన కర్త లోకమాన్య బాలగంగాధర తిలకు వర్ధంతి నమితోత్సాహముతో కడు వైభవం బుగ జరిపితిమి. స్వరాజ్య మూల బీజమును భారత దేశ పితామహుడును, కీర్తి శేషులును, యగు దాదాభాయి నవరోజి గారి యొక్కయు మనమునస్కర్తయగు శ్రీ రాజా రామ మోహనుని యొక్కయు ఆంధ్ర భాషా పోషకుండును ఆంధ్ర భోజుడును యగు, శ్రీ కృష్ణ దేవ రాయసార్వభౌముని యొక్కయు, జీవిత చారిత్రముల సంస్మరించి సంవత్సరోత్సవములు జరిపితిమి. విజయ దశమి, శ్రీ రామ జయంతి యాది గాగల యుత్సవములను, గోవింద సేవా తత్పరులమై భక్తి పూర్వకముగ పూజలు సల్పితిమి.

గ్రంథములు వార్తా పత్రికలు :— ప్రస్తుతము గ్రంథాలయమున 359 ఆంధ్ర గ్రంథములును, 1 సంస్కృత గ్రంథములును, 9 ఆంగ్ల గ్రంథములును యున్నవి. ఇందనేకములు కొన బడినవి. మిగిలినవి దాతలచే నివ్వ బడినవి. ఈ నిలయమునకు ఆంధ్ర దైనిక పత్రిక, వారపత్రిక, ఆంధ్రవాణి, నెల్లూరి పత్రిక, శ్రీ వేంకటేశ పత్రిక, బాల భారతి (ఉచితము) గ్రంథాలయ సర్వస్వము, శ్రీ వైఖానస పత్రిక (ఉచితము) మరియు సుబోధినీ గ్రంథ మాల, సాహిత్య సమితి, ఆంధ్ర సాహితీ గ్రంథ మాల, మొదలు గాగల ప్రచురములును వచ్చుచుండును. సభ్యులు మాత్రము గ్రంథముల గృహములకు దీసి కొని పోదగు. ఇతరు లందరును నిలయములో మాత్రము జూడ వచ్చును.

విద్య : — పగలంతయు కాయకష్టముల చేయు బీద బాలుర (నిమ్న జాతులకు) నయితేను విద్యాదానం బొనర్చుటకు రాత్రి పాఠశాల యొందు నిలయ పక్షమున నిర్వహింప బ్రయత్నించు చున్నారము. దయామయులగు విద్యాభిమానులు, యయూర్థ్య సాహాయ్యము విరివిగ లభ్యమై, భవన నిర్మాణము ద్యైన వెంటనే అకార్యమును కృతార్థులంపగల మని విన్నవించెదము.

కరపత్రములు : — మాటలచే కార్యములు సాధించుట కన్న కార్యరూపమున పని చేయుటయుత్తమమని, సులభ శైలిని, ఉపయోగకరము లగు విషయముల, కరపత్రముల వలె నచ్చొత్తించి, ప్రజలయందు నూతన పద్ధతుల గావింప మొదలిడి, గత వత్సరము "ఆంధ్ర రాష్ట్రీయము" యను విషయమున కరపత్రము లచ్చొత్తించి పంచి పెట్టి యుంటిమి. ఈ వత్సరమున మన దేశమును దారిద్ర్య దేవత వశమొనర్చి పీల్చి పిప్పి చేయుచున్న, (మద్య పాన నిరసనము) గూర్చి గ్రంథ రూపమున కర పత్రముల నచ్చొత్తించి విరివిగ పంచి పెట్టితిమి. ఇందులకై ధన సహాయ్యము విరివిగ గావించిన మా పోషకులలో నొకరగు శ్రీ యుత, గుండా రెడ్డి, రంగయ్య రెడ్డిగారికని, మా కృతజ్ఞతా వందనము లర్పించుచు, తనవలె మహాశయులును, ఇలాటి సాయ మొనర్ప వేడుచున్నారము.

ఆదాయ వ్యయములు : — ఈస్వతీయ వత్సరము సభ్య చందాల వలనను, భాషాభిమానముతో నిచ్చిన విరాళముల రూపముగను గ్రంథాలయమునకు వచ్చిన ఆదాయము మొత్తం. రు. 105-0-0

ఇందు ఖర్చు : — .

| | |
|---|---|
| గ్రంథములకు | 15-0-0 |
| బీరువాకు. | 32-0-0 |
| ముద్ర. | 3-8-0 |
| వార్తా పత్రికలు. | 24-12-0 |
| తపాలా, అచ్చు ముద్రణ. | 12-0-6 |
| చిల్లర సామానులు. | 7-0-0 |
| ఇతర ఖర్చులు. | 2-0-0 |
| వెరశి మొత్తం. | 96-2-6 |
| నిలవ. — | 8-13-6 |

బూదూరు రామానుజులు రెడ్డి
(కార్యదర్శి.)

# ప్రథమ పల్నాడు గ్రంథాలయ ప్రతినిధి మహాసభ,

# గంగవరము. ౨౦-౧౧-౧౯౨౦

## ఆహ్వాన సంఘాధ్యక్షులగు గోవి నరసయ్య గారి ఉపన్యాసము.

ఆర్య సోదరులారా! ఆంధ్ర మాతృ ప్రియపుత్రులరగు మీకు స్వాగతము. దేశభక్త వతంసులరగు మీకు స్వాగతము. గ్రంథాలయోద్యమ మతి పవిత్రమైనది. ఆహార నిద్రా భయ మైథునములవలనగాక జ్ఞానము గలుగుట వలన పశువులకంటె మనుష్యులు శ్రేష్ఠులగుచున్నారు. అట్టి విజ్ఞానము గ్రంథములయందిమిడియున్నది. అట్టి గ్రంథములు ప్రజా సామాన్యమునకు సులభసాధ్యములు కావు. ప్రజా సామాన్యము నందు జ్ఞానదీపములను [illegible] యే యీ గ్రంథాలయోద్యమము యొక్క ముఖ్యోద్దేశము. ఆ గ్రంథాలయోద్యమ లతయొక్క పుష్పములుగా మన పల్నాటి యందు షుమారు పది గ్రంథాలయములేర్పడినవి. పని చేయుచున్నవి. ప్రస్తుత కాలమున ప్రతివిషయమును మనదేశమున రాజ్యాంగమునకు లోబడియున్నది. ఇప్పటి కీయ్యది ప్రజలచే నడుపబడుచున్న స్వాతంత్ర్యోద్యమము. మాననీయులగు కొండా వెంకటప్పయ్య పంతులుగారు శాసన సభలో నీయువ్యమునకు నిరువది వేల రూప్యముల ప్రభుత్వము వారు యిచ్చునట్లు కృషిసల్పి కృతార్థులైరి. ఆధనమును స్వీకరించినయెడల వారివారు [illegible] [illegible] యొక్కయు [illegible] [illegible]

మాయని కొందఱు గ్రంథాలయ సోదరు లనుమానించు చున్నారు. ఆ యనుమానమును చెఱచుటకే మీ రిక్కడి కాహ్వానింప బడితిరి. మా యాహ్వానమును స్వీకరించి దూరప్రయాణ శ్రమకోర్చి యింత దూరము విచ్చేసినందుకు మీకెల్లరకును కృతజ్ఞుడను. వసతులు తక్కువగల కుగ్రామవాసుల మైన మాలోప భూయిష్టములను స్వీకరించి చర్చనీయాంశమును చర్చించి సభను జయప్రదముగ నిర్వహించుటకు నాహ్వాన సంఘపక్షమున మీకు వందనముల నర్పించుచున్నాను. నిస్సారమైన నాయుపన్యాసములవలన మిమ్ముల కష్టపెట్టుటకు నాకు ఇష్టము లేదు. సభాధ్యక్షుని మహోపదేశమును వినుటకు మీరందరు ఉవ్విళ్లూరు చుందురని నేనింతటితో విరమించు చున్నాను.

ఓం శాంతిః.

## అధ్యక్షులగు కోలవెన్ను రామకోటీశ్వర రావు బి. ఏ. బి. ఎల్. గారి ఉపన్యాసము-

మహాజనులారా! గ్రంథాలయ సోదరులారా! వీర భూమియగు పల్నాటి సీమయందు గ్రంథాలయోద్యమము మొలకెత్తి, విజృంభించి, నేటికి తాలూకా గ్రంథాలయ సభ సమావేశమగుచుండుట కెంతయు సంతసించు చున్నాను. పండితవర్యులును, ఉద్యమ నాయకులును పలువురుండ కేవలము సేవకుడనగు నేను సభాధిపత్యము వహించుటకు సంశయించుచున్నాను. కాని పల్నాటి సోదరుల యాజ్ఞ నుల్లంఘించుటయు వారల నిరుత్సాహపరచుటయు పాడిగాదని తలచి నేనీ పదవి నంగీకరించితిని. నాకీ గౌరవ మొసంగినందులకు మీకు వందనము లర్పించుచున్నాను.

ప్రజల జ్ఞానాభివృద్ధి కావించి, వారిలో ఐకమత్యము స్వయం సహాయము, కార్యదీక్ష, దేశాభిమానము, వృద్ధి కొల్పుటకే గ్రంథాలయోద్యమము బయలుదేరినది. దేశాభ్యుదయ కాములగు సదుద్యమములు కన్నింటికిని గ్రంథాలయోద్యమ ప్రచారకులు చేయూత నొసంగవలయు నదియే ఉద్యమ స్థాపకుల వాంఛ. గ్రంథాలయోద్యమ మతి త్వరితముగ నాంధ్రదేశమంతటను వ్యాప్తి చెంది ఆంధ్రుల పురోభివృద్ధికి ముఖ్య సాధకముగ వెలయుచున్నది.

గ్రంథాలయోద్యమము నెరపి పెంపొందించిన వారికి రెండు విషయములు పొడగట్టును. ౧ దొరతనమువారి సహాయమును పొందకయే గ్రంథాలయములు స్థాపితములయి వర్ధిలుచున్నవి. ౨ ఉత్సాహవంతులగు యువకులు స్వశక్తి వలన నీయుద్యమమును జయప్రదముగ నిర్వహించుచున్నారు.

ప్రతివిషయమును దొరతనమువారి సహాయ్యమపేక్షింపక, ఐకమత్యమువలనను, స్వయం సహాయము వలనను, మన దేశీయులు ఉత్తమకార్యములను నెరవేర్చగలుగుదురనుటకీ నిదర్శనము చాలదా? ఆంధ్రయువకులు కేవలము నిరర్థక వాగ్వాదములతో కాలయాపన చేయక కార్యరంగమున ప్రవేశించి దేశసేవ చేయగలుగుదురనుటకీ నిదర్శనము చాలదా?

గ్రంథాలయోద్యమము మనదేశమునకు నూతనము గాదనియు ప్రాచీన భారతవర్షమున ప్రశస్త గ్రంథాలయములుండి భాషాసేవ కావించినవనియు నిరూపించుటకెన్నియో సాధనములు కలవు. కాని ప్రాక్తన భారతవర్షమును గూర్చియు, ఆంధ్రగ్రంథాలయోద్యమ ప్రాశస్త్యమును గూర్చియు మీరు పలుమారులు పత్రికలలో పఠించి యున్నారు. ప్రస్తుతము పల్నాడు తాలూకా యందీ యుద్యమమును నిర్వహించు విషయమున కొంత ముచ్చటించెదను.

ఇచ్చట సుమారు ౧౨ గ్రంథాలయముల ప్రతినిధులు సమావేశమైనట్లు నమ్ముచున్నాను. వెంటనే తాలూకా గ్రంథాలయ సంఘము నేర్పరచి సమర్థులగు కార్యనిర్వాహకుల నెన్నుకొనుడు. ధనవంతులును వయోవృద్ధులును మీకు తప్పక సాయము చేయుదురు. కాని కార్యభారమంతయు యువకులే వహింపవలసియుందురు. ఆడంబరములేక నిర్మల హృదయముతో ఉద్యమవ్యాప్తి కావింప వలెను.

వీలు ననుసరించి కారెంపూడి గ్రామమునగాని మఱియొక గ్రామమునగాని తాలూకా గ్రంథాలయసంఘ కార్యస్థాన ముండవచ్చును. తాలూకా యందలి ప్రతి గ్రంథాలయమును సంఘమునకు శాఖగా చేరి కొంతమొత్తమును చెల్లించుచుండ వలెను.

ప్రతిగ్రంథాలయమును చుట్టు ప్రక్కలనున్న గ్రామములనున్న ప్రజలకు ముఖ్యవిషయముల గూర్చి బోధించుచు గ్రంథాలయ స్థాపనగూర్చి హెచ్చరించుచుండ వలెను. గ్రంథాలయమునకు విశేషధనము కావలెనను అపోహ మనలో ప్రబలియున్నది. విశేష ధనము వ్యయపరచి

వేల సంఖ్యగల పుస్తకములను సేకరించియు ప్రజా సామాన్యమున కుపకరింపని గ్రంథాలయములు కొన్నిగలవు, స్వల్ప సంఖ్యాపుస్తకములున్నను అమూల్యమగు దేశసేవచేసిన గ్రంథాలయములును కొన్నికలవు. గ్రంథాలయములను వెంటనే స్థాపింప లేకపోయినను నెల కొకరూప్యము ఖర్చుతో పఠన మందిరములైనను నెలకొల్పవచ్చును.

గ్రంథములను సేకరించుటయు వార్తాపత్రికలను పఠించుటమాత్రమే గాక గ్రామజీవనము నందెన్నియో విధముల పాల్గొని మన గ్రామములను భూలోక స్వర్గములుగ మార్చుగలశక్తి గ్రంథాలయ సోదరులు జూపవలెను.

గ్రామములందలి కక్షలను రూపుమాపి, ఐకమత్యము పెంపొందించి చేతిపనులనువృద్ధిపరచి సర్వవిధముల సేవ యొనర్చి గ్రంథాలయ సోదరులు ఆదర్శప్రాయు లయ్యెదరుగాక!

"పల్లెపదాల జీవము నిల్పుకొన్న పల్నాటివీరుల రక్తనాళపటిమ" ననుసరించి పూర్వమువలెనే, పల్నాటిసీమ దేశాభిమానమునకును విజ్ఞానమునకును పట్టుగొమ్మ నగునుగాక:

## తీర్మానములు.

౧(క) దేశ భక్తాగ్రణియు, సుప్రసిద్ధ విద్వాంసుడును, గీతారహస్య రచయితయు నగు శ్రీ లోకమాన్య బాల గంగాధరతిలక్ గారి నిర్యాణమునకు యీ సభవారు తమ విషాదమును తెలుపుచు, వారి యాత్మకు శాంతిని ప్రసాదించవలెనని సర్వేశ్వరుని ప్రార్థించుచున్నారు.

(చ) ఆలోకమాన్యుని జ్ఞాపకార్థము ప్రతి సంవత్సరమును వారి నిర్యాణ దినమున స్మారకోత్సవములను జరుపుచుండవలెనని గ్రంథాలయాధిపతుల నీ సభవారు ప్రోత్సాహించుచున్నారు.

౨. గుంటూరుమండల గ్రంథాలయ సంఘపక్షమున జరుగుచున్న కరపత్ర ప్రచురణ మొదలగు కార్యములను యీ సభవారు ఆమోదించుచు అందులకు ధన సహాయము విరివిగ నొసంగవలెనని దేశాభిమానులను శ్రీమంతులను యీ సభవారు ప్రార్థించుచున్నారు.

3. పల్నాడు తాలూకాలందు గ్రంథాలయోద్యమము ను జయప్రదముగ నిర్వహించుటకు ఒక తాలూకా గ్రంథాలయ సంఘము యేర్పరచుటకు యీ సభవారు తీర్మానించుచున్నారు. ఈ సంవత్సరమునకు కార్యస్థానము కారెంపూడియందు ఉండవలయు నరియు సభవారు తీర్మానించుచున్నారు.

౪. ఈ సంవత్సరమునకు ఉద్యోగీయుల నీక్రింది విధముగ యెన్నుకొనిరి. అధ్యక్షులు గోవి మల్లికార్జున శాస్త్రి. మాదుగుల. ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ రాయస్న శ్రేష్టి రెంటచింతల. కార్యదర్శి కోశాధ్యక్షులు. రామరాజు కాశీశ్వరరావు, కారెంపూడి. సంచార కార్యదర్శి లంకా గోపాలకృష్ణశాస్త్రి, వప్పెగర్ల.

౪. పల్నాడు తాలూకా యందలి ప్రతి గ్రామము నందు ధర్మ గ్రంథాలయములను పత్రికా పఠన మందిరములను స్థాపించుట అత్యవసర కర్తవ్యమని ఈసభవారు తాలూకా వాసులను ప్రోత్సాహించుచున్నారు.

౫. ఇటీవల మదరాసు ప్రభుత్వము వారు గ్రంథాలయముల కొసంగెదమని ప్రకటించిన విరాళమును ప్రస్తుతపరిస్థితులలో తాలూకాయందలి ఏ గ్రంథాలయమును స్వీకరించ గూడదని యీ సభవారు తీర్మానించుచున్నారు.

౬. గ్రంథాలయము నందలి గ్రంథములను సాధ్యమైనంతవరకు చందాదారులు కానివారికి కూడనుసరించు గృహములకు యిచ్చుచుండ వలెనని యీ సభవారు తీర్మానించుచున్నారు.

# గ్రంథాలయములు, బర్మాదేశము.

జన సామాన్యమందు విద్యాభివృద్ధి చేయుటకు గ్రంథాలయములు ముఖ్యసాధనములు. ప్రస్తుతము మన మాతృదేశ మాయుద్యమమున భూతిఖండమందలి యన్ని దేశములలో కెండవస్థానమును వహించి యున్నది. ఆయుద్యమ మీబర్మాదేశమునం దన్నట్లు కాన్పించుట లేదు. అందుచే లేదనరాదు. అయితే యీ దేశముయొక్క

రాజధాని పట్టణమగు రంగూనుపురమునందు మూడు గ్రంథాలయములు గలవు. అందు "బర్నార్డు ధర్మ గ్రంథాలయము" ముఖ్యమైనది. ఇది రంగూను కళాశాల యందున్నది. బర్మాదేశము వైశాల్యమున పెద్దదయినను జనసంఖ్యయందు మిగుల లోపించి యున్నది. మరియు నిది భరతఖండమున రమారమి నాల్గవ భాగమంత వైశాల్యము గలిగియున్నది. బర్మాదేశమున రంగూనమాత్రము యితరదేశములకన్న పరిశ్రామిక విషయముల యందు యభివృద్ధి యగుచుండు నప్పుడు రంగూనలో కమీషనరు యుద్యోగ పదవి నిర్వహించిన కీర్తిశేషులగు యీ. బర్నార్డు యను దొరగారిచేత నెలకొల్పబడి క్రమేణ దొరతనమువారి పాలాయెను. అంతట కొన్ని సంవత్సరములకు దొరతనమువారు కళాశాలవద్ద నొకశాల భవనము నిర్మించి దానియందు యనేక వివిధ గ్రంథ రాజములను పోగుచేసి యీ దేశమునందు విద్యార్థులకొఱకును, యువకుల నిమిత్తము, కాపాడుచున్నారు. ఈగ్రంథ భాండాగారమునందు పలువిధములగు దేశచరిత్ర గ్రంథములు, వైద్య, శిల్ప, పరిశ్రామిక గ్రంథ రాజములును గలవు. మరియు యనేక యముద్రిత గ్రంథములను వ్రాతప్రతులను బర్మా రాజ్యాంగమువారు వ్రాయించి యీ గ్రంథాలయములో నుంచి యున్నారు. బర్మా భాషకుసంబంధించిన తాళపత్ర గ్రంథ రాజములు లెక్కకు మిక్కుటముగా యున్నవి. ముఖ్యవార్తాపత్రికలు విద్యావిషయమునకు సంబంధించిన మాసపత్రికలు ప్రభుత్వమువారిచే ప్రచురించబడు గెజట్లు మున్నగు పత్రికలు గ్రంథాలయమునకు అనుబంధముగా నున్న పఠనమందిరమున కానవగును. ఈ భాండాగారము జనసామాన్యమునకు ఉపయోగకరమగు విధముగ నున్నది. పదునారు వత్సరములకు మించిన ప్రతిబాలిలోనివారును యీ గ్రంథ నిలయమునకు విచ్చేసి, వారికవలసిన గ్రంథములను చదువవచ్చును. మరియు గ్రంథములను ఎరువుగా యింట్లకు తీసుకొనిపోయికూడ చదువవచ్చును. అట్టివారు యీ పురమున నొక భాగమందు నివసించు వారలుగా నుండవలెను. ఈ గ్రంథాలయపు కార్య నిర్వహణమును జరుపుటకు నారితేరిన వారగు బర్మాయిద్యూకేషనల్ సిండికేటుగారు ముఖ్యవిచారణకర్తలుగాయున్నారు. ఈ నిలయము ఉదయము ఏడుగంటలు మొదలు సాయంకాలము ఆరుగంటలవఱకు అనుదినము తెరచియుండును. మాసములో కడపటి సోమవారము మాత్రము సెలవుదినము. దేశమున యనేక స్థలముల నుండి బర్మాజాతివారు గ్రంథపరిశోధనార్థమై యెల్లప్పుడు నిక్కడికి వచ్చుచుందురు. మరియు నీగ్రంథాలయము తరుపున అప్పుడప్పుడు సభలు జరుగుచుండును. ఇందు పలువురు పలు విషయముల ప్రసంగములు జరుపుచుందురు.

నానా దేశీయుల మత సాంప్రదాయముల కొఱకు స్థాపింపబడిన గ్రంథభాండాగారములు కొన్ని కలవు. మన మాతృదేశీయులకొఱకు నెలకొల్పబడిన సంఘములు రెండు మూడు గలవు. అందును ముఖ్యమైనవి ఆంధ్ర మహాజనసభయునింకను ఆంధ్రమహాజన సంఘమను రెండు సభలు గలవు. వీటితోగూడిన గ్రంథాలయములు గలవు. వానిలో లోక సమాచారములను యెరుగుట కొఱకై దేశీయపత్రికలను, తెప్పించి పఠనాలయమునుంచి యున్నారు. ఈ సంఘముల నొక్కొక్కటిలోను సుమారు ౫౦౦ ల గ్రంథములకు తక్కువలేక యాంధ్రములోను, యాంగ్లమునందును యున్నవి. ఈ గ్రంథరాజములెల్లను బీరువలలో సుందరముగా నమర్చబడి యున్నవి. కావలసినంత మంది సభ్యులుకూడ నుండునట్లు కనబడుచున్నారు, ఈ గ్రంథాలయములు యాంధ్రులెల్లరను యుచితమైనను నెక్కువమంది పాఠకులు కనబడుటలేదు. మరియు నీసంఘములవారిచే స్థాపింపబడు పాఠశాలలున్ను క్రమముగా పనిచేయుచున్నవి.

ఇక బర్మావారి గ్రంథాలయములను గూర్చి విచారింతము. ఈదేశములో వీరి గ్రంథాలయములు వీరి పాగోడాయను దేవాలయములలోను ధనికుల కుటీరములలోను చూడవచ్చును, మనదేశీయులవలెనే యీదేశమువారు వారి మాతృభాషాభివృద్ధికొఱకు యిప్పుడిప్పుడు విద్యాసంఘములెల్లను భాండాగారముల నెలకొల్పి వానికై తగినంత శ్రద్ధతో పాటుపడుచున్నారు. ఇప్పుడిప్పుడు వారి బౌద్ధ దేవాలయములలోనపఠనాలయమో, గ్రంథాలయమో చూడవచ్చును. మరియు - యిప్పుడిప్పుడు నూతనముగా వెలువడు గ్రంథములను, పత్రికలను తెప్పించుచున్నారు. ఇదిగాక యీదేశపు మహనీయుల యొక్కయు, యీదేశములలోనుండు గొప్ప పుణ్యస్థలముల యొక్కయు చిత్రపటములను సేకరించి గ్రంథాలయము నలంకరించి యున్నారు. యిప్పుడిప్పుడు సుప్రసిద్ధులను రప్పించి యుపయోగకరములగు ఉపన్యాసములిప్పించుచున్నారు. బర్మాదేశీయులలో స్త్రీలు ఎక్కువ విద్యావతులుగను యున్నారు. మరియు వీరు దయార్ద్రస్వభావులుగను, ధనవంతురాండ్రుగనుండు

నటులు కాఁజూచుచున్నారు. వీరిలో ననేకులు చిత్రకళల యందును, చేతిపనులలోను నారి తేరిన వారుగను యున్నారు. ఇక పురుషులెల్లరును వీరివలననే దేశాభివృద్ధికొఱకు, భాషాభివృద్ధికొఱకు పాటుపడిన కొలఁదికాలములోనే యత్యున్నత దశకు రాఁగలరని నొక్కి చెప్పవచ్చును.

మామిడి సుబ్బరామయ్య,
కార్యదర్శి,
ఆంధ్రగానము గ్రంథాలయము, రంగూను.

# బాలభటోపాధ్యాయశిక్షాస్థానము, కోడూరు—కడపజిల్లా

ఏమానవుఁడు మాతృదేశసేవ జేయ నిశ్చయించునో, ఏవ్యక్తి తాను దేశీయుల కెల్లప్పుడు సాయపడఁ గోరునో, ఏ పురుషుఁడు సత్ప్రవర్తన గలిగి యుండ నిచ్ఛగించునో, ఏ మనుజుఁడు తన జన్మ సార్థకపరుపఁ గోరునో, అట్టివాఁడు బాలభటుఁడై యుండవలయును.

పరమోత్కృష్టమైన బాలభట ధర్మములను, ప్రతిజ్ఞలను కొన్ని సూచించెద.

బాలభటుఁడు విశ్వాసపాత్రుఁడు. దైవభక్తిని, దేశభక్తిని, రాజభక్తిని, మాతాపితరుల యెడ భక్తిని, గల్గి యుండవలయును. ఇతరుల కెల్లప్పుడు సాయపడును. ఏ జాతి మతము వాఁడైనను అందరకు నతఁడు స్నేహితుఁడు. భూతదయ గలవాఁడు త్రికరణశుద్ధి గలవాఁడు పైవాక్యము లీసంస్థోద్యమ మహత్త్వమును దెలియఁ జేయుచున్నవి. సరియగు దేశసేవ జేయవలయునన్న యింతకన్న మిన్నయగు పవిత్రోద్యమమును, మఱొండు గాంచ జాలమని సాహసింత్రు.

ఈ యుద్యమమును ఆచరింపఁ బెట్టిన వారు సత్యమున హరిశ్చంద్రునితో సమానముగను, భక్తియందు ప్రహ్లాదునితో సమానముగను, త్యాగమున శిబిచక్రవర్తితో సమానముగను, దీక్షయందు విశ్వామిత్రునితో సమానముగను, పరాక్రమమున అభిమన్యునితో సమానముగను, అగుదురనుటకు సందియ మొక్కింతయు లేదు.

ఈమహత్తరోద్యమ తత్త్వమును గ్రహించియే యీ కోడూరు పురవాసు లీశిక్షాస్థానము నాహ్వానించి తమ మాతృసేవాతత్పరతను వెల్లడించిరి. వీరి యాహ్వానముల కియ్యకొని చిత్తూరు, అనంతపురము, కడప మండలముల నుండి పలువురు శిక్షణ నభ్యసించుట కరుదెంచిరి. ఈ గ్రామ పరిసర ప్రదేశములు నదులతోను, గిరిరాజములతోను, కాననములతోను, పలు సుందర యుద్యాన వనములతోను, వీనులకు విందొనర్చు శుకపికకలస్వనములతోను, సౌఖ్యదాయక మగు పిల్లవాయువులతోను, సువాసనలతోను నిండిన చందన, శ్రీగంధ సంపెంగ తరువులతోను, చూచుట కుత్సాహముగ నాడు మర్కట చెలగాటలతో గూడిన గొప్ప వృక్షములతోను, పలు రంగుల, పలు సువాసనల గల పుష్పసౌరభములతో నిండిన యనేక లతానికుంజములతోను, నిండి యుండి చూపరుల కుత్సాహమును, ఆనందమును, సౌఖ్యమును గల్గించుచుండును. ఇట్టి సుందర ప్రదేశమున నీ శిక్షాస్థానము నేర్పఱచుట కడు సంతసము. ఈప్రదేశము బాలభటులాడుకొనుటకును, విహరించుటకును, రమ్యమగు ప్రదేశమని చెప్పకయే చెప్పుచున్నది. ప్రతిదిన సాయంతన మీ సుందర ప్రదేశములందు సన్యాసి, బాపన, గొల్ల, ఎరుకల, ఏనాది, చాకలి, మంగలి, సాహెబు, ఎలుగుబంటు మొదలగు వేసముల ధరించి, కోటముట్టడి, సింహపువేట, వేగుల వారి యాట, తంతి త్రెంపుట, మొదలగు బాలభట క్రీడల నాడుట కరిగెడివారము. కొన్ని దినముల రాత్రుల యందు గూడ నాడుచుండెడి వారము. ఈగ్రామమే గాక చుట్టుపట్టు గ్రామములు గూడ నరుగుచుండెడి వారము. ఆ గ్రామముల ప్రజ లందరకును మేము విచిత్ర ప్రతిమలవలె గనుపడెడి వారము గాఁబోలు. ప్రతిదినము మమ్ముల నత్యాశ్చర్యమువలె జూచుచు వెంబడించెడి వారు. ఆసమయమున కమ్మని త్రావుల నొసగు

లతల మధ్యను, వృక్షముల మీదను దాగు కొనట కనుపడుటచే నాడుట కత్యుత్సాహముగ నుండెడిది. అప్పుడు మాయానంద మనంతము. ఈగ్రామ పెద్దలు పిన్నలు గూడ నెంతయో యుత్సాహము గల వారగుట చేతనే నీ శిక్షా స్థానము నాహ్వానింప గల్గిరి. వీరు సత్కార్య నిర్వహణము నందత్యంత యుత్సాహ పూరితులు. కార్య దక్షులు. దేశారాధన పరులు. శిక్షాస్థానము నెంతయో జయప్రదముగ నెరవేర్చి తమ కార్య దక్షతను వెల్లడించిరి. దీనికైతోడ్పడిన వారిలో ముఖ్యులు వేదము వెంకట కృష్ణశర్మ భద్రి సీతారామ సోదరులు, మొదలగు వారు. ఈ యుద్యమమునకు తోడ్పడి యెంతయో యుత్సాహముగ నిను గ్రామమున నీ శిక్షా స్థానమును నిర్విఘ్నముగ జరిపిన నీ యువకుల కెల్లను సర్వేశ్వరుడు చి రాయు రారోగ్యముల నొసంగుచు వీరింకను నిట్టి సదుద్యమముల కెల్లప్పుడు దోడ్పడ పురి గొల్పుగాత యని ప్రార్థించుచున్నాము.

ఆంధ్ర సోదరులారా! నాటి దేశములు సదుద్యమములయెడ పాల్గొని తమ తమ నామములను సార్థక పఱచుచుండ మీరింకను తడవు జేసెదరేల? ఈ మహోత్కృష్టమైన నీ బాల భటోద్యమ మందు మీ రెల్లరు పాల్గొని జరుగ బోవు ప్రపంచ పునర్నిర్మాణ మందు గూడ జేయూత నొసగి దేశారాధన పరులై మీయశశ్చంద్రికల వెదజల్లుడు.

—శోణు రామస్వామి చౌదరి.

# గంజాం మండల ఆంధ్ర గ్రంథాలయ తృతీయ మహాసభ.

బారువ 27—6—1929.

## ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీ జగన్నాథ పాడీఖడంగ జమీందారుగారి స్వాగతోపన్యాసము.

గంజాంమండల ఆంధ్రగ్రంథాలయ తృతీయ మహాసభా సన్మాన సంఘపక్షమున మీకందరకు నాహృదయపూర్వక స్వాగతమిచ్చుటకై నాకవకాశము గలిగించినందుకు మిక్కిలి సంతసించుచున్నాను, ఈ మండు వేసవి కాలములో తీవ్ర నిదాఘతాపమున కోర్చి దూరము నుండి మిక్కిలి ప్రయాసముతో ప్రయాణముజేసి మా యాహ్వానమును గౌరవించి యిచ్చటికి దయచేసినందులకు యీ గ్రంథాలయోద్యమము నందు మీకెల్లరకుగల సానుభూతియు, నుత్సాహమును మాత్రమే కారణంబులుగాని మరియొకటి కాదు. ఇచ్చటకు విచ్చేసిన తమ కు తగిన సత్కారములొనర్చి తగిన సౌకర్యములను కలుగ జేయ లేకపోయితిమని మిక్కిలి చింతిల్లుచు లోపములను మన్నింప వేడుచున్నాను. అయినను ఈ భారము మామీదవేసుకొనుట, దానిని జయప్రదముగ నిర్వహింపగల శక్తి మాయందుగలదని నేనెప్పుడునుగాను, మీయందరి వలె వంతువుగ గ్రంథాలయోద్యమమందు గల యుత్సాహమే కారణము.

బ్రహ్మపురమునం దుద్భవించిన గంజాంమండల ఆంధ్రగ్రంథాలయ సంఘము ఛత్రపురం, నరసన్నపేట, పలాస, సోంపేట, హిరమండలమునందు త్రిమాసములను సంచారముగావించి, శ్రీకాకుళ నగరం నందు మహాసభలను జరిపిన యీ గంజాంమండల ఆంధ్రగ్రంథాలయ మహాసభ తృతీయ వత్సరమున పుణ్యక్షేత్రమనదగు బారువలో సమావేశమగుటకు ఎంతయు తగినదని చెప్పుటను సాహసించుచున్నాను.

### స్థల పురాణము.

తామిప్పుడు సమావేశమైన యీ బారువగ్రామము చరిత్రను పరిశీలించి చూడగా, సుప్రసిద్ధమయినదని మీకందరికి తెలియజేయుటకు మిక్కిలి సంతసించుచున్నాను. పరశురాముడు మహేంద్రగిరియందు తపస్సు చేసికొని యుండుటచే ఆయన తపోబలముగ "ఉద్దానమను" ప్రదేశము ఉత్తమమైన ఫలవృక్షములతో చెలువారుచు, కోనసీమను తలపించుచున్నది. ఇప్పటికిని నేటి కిని ప్రసిద్ధముగ నున్నది. ఇట్టి పరశురామ తపోమహిమనుండి మహేంద్రగిరియందు ఉద్భవించిన మహేంద్ర తనయయను పుణ్యనది దక్షిణమున ప్రవహించుచు, యిచ్చట సాగరసంగమమగుటచే పవిత్రమగుచుండ, వేలకొలది జనులు విచ్చేయుచుందురు. పాండవప్రతిష్ఠితంబగు శ్రీ జగన్నాథ స్వామి, కోటిలింగేశ్వరస్వామి వారి దేవాలయముల దర్శనముచే ఈ బారువగ్రామము పురాణ ప్రసిద్ధమై సుప్రసిద్ధముగ నున్నది.

25



## ఆంధ్ర గ్రంథాలయోద్యమము.

ఈ మండలములో స్వల్పభాగములు తప్ప విశేషభాగములు ఆంధ్రప్రదేశ మగుటకు ఆంధ్ర గ్రంథాలయ వ్యాప్తియే ముఖ్యోద్దేశముగ నున్నది. ఈ మండలమున 1917 సంవత్సరమున 24 ఆంధ్ర గ్రంథాలయములుండెను. వీటిలో బహుసంఖ్యాకములు పల్లెలలో గలవు. 4 సమాజములు ప్రత్యేకము స్త్రీలచే నిర్మింపబడియున్నవి.

ఈ గ్రంథాలయము లన్నిటిలో సంస్కృత

| | |
|---|---|
| గ్రంథములు సుమారు | 430 |
| ఆంధ్రగ్రంథములు | 6770 |
| ఆంగ్లేయ గ్రంథములు | 4020 |
| ఉత్కళ గ్రంథములు | 135 |
| తాళపత్ర గ్రంథములు | 120 |
| మొత్తం | 11475 గలవు |

ఈ గ్రంథాలయములకు ఆంధ్ర ఆంగ్లేయ పత్రికలు తెప్పించుచు పత్రికా పఠనము జరుపబడుచున్నది. ఈ గ్రంథాలయములకు 692 పురుష సామాజికులును, 162 స్త్రీ సమాజికురాండ్రును, 939 ఉచిత సామాజికులును గలరు. భాషాభిమానము గలవారలు 2 అణాలు మొదలు ఒక రూపాయ వరకు చందాల నొసంగుచున్నారు. కొందరు విరాళము లొసంగుచున్నారు. స్త్రీలును, బీదవిద్యావంతులును ఉచితముగ గ్రంథముల నుపయోగించుచున్నారు. ప్రభుత్వమువారి సహాయము లేకయే ప్రజలు గ్రంథాలయముల నిర్వహించుచు జనసామాన్యముయొక్క విద్యాభివృద్ధి కెంతయో తోడ్పడుచున్నారు. మండల గ్రంథాలయములలో 8 గ్రంథాలయములకు స్వంత భవనములు గలవు. కొన్నిటికి భవన నిర్మాణ ప్రయత్నములు జరుగుచున్నవి. మరికొన్ని అద్దెయిండ్లలోను, భాషాభిమానుల స్వగృహము లందును గలవు. ఈ గ్రంథాలయము పక్షమున ప్రజల కుపయుక్తములగు మహాత్కార్యము లనేకములు జరుపబడుచున్నవి. కొన్ని గ్రంథాలయముల పక్షమున రాత్రిపాఠశాలలు స్థాపించి బీదల విద్యాభివృద్ధి కెంతయో తోడ్పడుచున్నవి. కొన్ని గ్రంథాలయముల సేవకసంఘములు స్థాపింపబడి బీదలకు అన్నవస్త్రదానములు జరుపబడుచున్నవి. గ్రంథాలయముల పక్షమున గ్రంథపఠనము, పురాణకాలక్షేపము బహుమతి పరీక్షలు మొదలగు ఘనకార్యములు జరుగుట అత్యంత శ్లాఘనీయముగ నున్నది. 1917 సం॥ మండల గ్రంథాలయ సంఘమేర్పడి గ్రంథాలయ సభ్యులు ఐకమత్య అన్యోన్య సహాయముల కార్యకర్తృతుల జరుపుటకుగాను 3 మాసములకు వొక్కొక్క గ్రంథాలయాధిపత్యమున జిల్లాలో పలుచోట్ల సభలను జరిపి మహనీయులచే ఉపన్యాసము లిప్పించుచు గ్రంథాలయోద్యమాభివృద్ధికై కృషిజరుపుట అత్యంత శ్లాఘనీయముగ నున్నది.

ఈ గ్రంథాలయోద్యమముయొక్క ముఖ్యోద్దేశము జనసామాన్యమునకు జ్ఞానోపదేశము చేయుటయే. ఈ యుద్యమము మన హిందూదేశమునకు క్రొత్తకాదు. ప్రాచీనకాలమున మన హిందూరాజ్యమున గూడ ననేక భాండాగారములను మన రాజులు నెలకొల్పియుండిరన్న సంగతి చరిత్రలవలన తెలిసికొనుచున్నారము. పిదప తురుష్క రాజ్యములో నెట్టి కష్టములు కలిగి యెంతెంత భాండాగారములు లెటుల నశించినవో తెలిసినయంశమే. ఇప్పుడో ప్రస్తుతాంగ్లేయ రాజ్యపాలనమున మనకట్టి యిక్కట్టులెల్ల తొలంగి పోయినవి. ఈ యుద్యమము ప్రజలకు జనసామాన్యమునకు జ్ఞానదాయకమగుట కనుకూల సమయమై యున్నది. ఈ గ్రంథాలయోద్యమమును సరియైన రీతిని నిర్వహింప జేసినచో నిందువలన గలిగెడులాభ మమితము. అమెరికా దేశమున నీ యుద్యమము అనేక విధముల సర్వజనాదరణీయముగా జేయబడి, దేశమున కమితోపకారము గలుగ జేయుచున్నది. "ఆండ్రూకార్నెజీ అనునతడు తన యార్జితములలో విస్తారభాగము యీ యుద్యమము నిమిత్తము వినియోగపరచి యెల్లెడల గ్రంథాలయములను స్థాపనము జేసి బీదసాదల కుచితముగా జ్ఞానసంపాదన సాధనములకలుగ జేసియున్నాడు. అట్టిపద్ధతుల నెల్ల కడు శ్రద్ధతో పరిశీలించి మన భారతవర్షమున శ్రీబరోడా మహారాజుగారు కూడ తమరాష్ట్రములో నట్టి భాండాగారములను స్థాపించి, కుగ్రామవాసులకు గూడ వాని లాభము నందజేయ నుద్దేశముతో సంచారగ్రంథాలయముల నెలకొల్పినారు. అట్టిప్రయత్నములు అమితఫల సాధ్యములు. మన ఆంధ్రదేశమున దొరతనమువారి సహాయము లేకుండగనే ప్రజలలో పరస్పర సహాయము వలన గ్రంథాలయోద్యమము 6 సంవత్సరములలో విశేషవ్యాప్తి గాంచి, సుమారు 600 ల గ్రంథాలయములు ఆంధ్రదేశమునందుండుటను మాతృభాషాభివృద్ధికై కృషి జరుపుచున్నవి. ఆంధ్రుల ప్రోత్సాహముచే, గతవత్సరమున అఖిల భారత దేశ గ్రంథాలయ మహాసభ మద్రాసునందు సమావేశమాయెను. మైసూరు, హైదరాబాదు, తిరువాన్కూరు మొదలగు సంస్థానాధీశులు తమ

సంస్థానములయందు ఈ గ్రంథాలయోద్యమమును విరివిగ వ్యాప్తి జేయించుచున్నారు. మద్రాసు ప్రభుత్వము వారు ఇరువదివేల రూప్యములు గ్రంథాలయోద్యమాభివృద్ధికై వినియోగించుటకు సంసిద్ధులై యున్నారు. ఈ యుద్యమమునందు దేశాభివృద్ధికి ముఖ్య సాధనములగు బీజము లిమిడియున్నవి. ఇందువల్ల రాగల లాభ మంతయు దేశమునకు చెందుటకు అందరును పాటుపడవలయును. ఈ యుద్యమము మన ఆంధ్రదేశమునం దంతటను వ్యాపించునట్లు చేయుమార్గము ననుభవశాలులైన మీ రందఱు కనిపెట్టుదురుగాక. నానాస్థలముల నుండి యిందుకొఱకై యిచ్చటికి వచ్చిన ప్రతినిధులయెడల సన్మాన సంఘమువారి వలన కలిగిన లోపముల సమన్వించుకొన సంఘపక్షమున మిమ్ములను గ్రమ్మర వేడుకొనుచు నపారానుభవము, కార్యనిర్వాహక నైపుణ్యము, జ్ఞానసంపద మొదలగు సుగుణముల కాకరమై మనకందరకు మార్గదర్శకులుగా నుండదగు నగ్రాసనాధిపతి నెన్నుకొనుటకు సభాసదులను వేడుకొనుచు, మహనీయులగు తమ కెల్లరకు ఆహ్వాన సంఘపక్షమున వందనపూర్వకముగ స్వాగతమిచ్చుచున్నాను.

జగన్నాథప్రసాద్ ఛడంగ.

గంజాము మండల తృతీయ గ్రంథాలయ మహాసభ అగ్రాసనాధిపతులగు

# ఇజ్జతాసార్ శ్రీ దేవిడీ జమీన్దారువారి

## అధ్యక్షకోపన్యాసము.

ఆంధ్రమహాజనులారా!

సోదరులారా!

ఆర్యులారా!

ఆంధ్రదేశమున నిక్కాలమున, ఎన్ని యుద్యమములు వెలువడి, పూర్వులెవ్వరును దలంచి యుండని రీతిని దినదినాభివృద్ధిం గాంచుచుండ— విద్యావ్యాపనమునకై ప్రభుత్వమువా రొసంగు సహాయము చాలకున్నదని యెల్లరెఱింగి తమ కుచితమని దోచిన రీతిని ప్రతి మానవుడును విద్యావ్యాపన మొనరింప బ్రయత్నించుచుండ —పట్టరాని యుత్సాహముతో ప్రతిపట్టణమునను, ప్రతి గ్రామమునను, గ్రంథాలయములు, రాత్రి పాఠశాలలు, నచ్చటచ్చట జాతీయ పాఠశాలలు వెలువడి విద్యావ్యాపక యత్నము నొనరింపుచుండ— గ్రంథాలయములు, వివిధములగు పుస్తకములం జేర్చుకొనుచు విద్యావినోదుల నాకర్షించుచు విజ్ఞానము జనసామాన్యమునందు ప్రసరింపజేయుచుండ — భాషాసేవానిరతులు గ్రంథాలయ సంఘముల నేర్పఱిచి, గ్రంథాలయ సభల జరిపి, యోచించి యుచిత మార్గము లరసి గ్రంథాలయోద్యమముల చక్కగ నడుప బ్రయత్నించుచుండ దేశమునం దెటు గన్నను నాంధ్రసరస్వతి తాండవ మాడుచు, త్వరలో నాంధ్రులందరును మానవ స్వాతంత్ర్య మహాఫలము ల[illegible] వినువారల కెఱుంగ జెప్పుచున్నట్టుల నాంధ్రోద్యమము పలు తెఱంగుల విలసిల్లుచు నుండగా— గ్రంథాలయోద్యమ ప్రాముఖ్యము బాగుగ నెఱింగిన సభ కగ్రాసనాధిపతిగ నెన్నుకొనిన మీకు, నా సుహృత్తులయం దిప్పు డేవిశేషము లుండజాలకునుట, నే నెఱింగియు భాషాసేవయందు నాకుగల భక్తిచేత ప్రోత్సహింపబడి యియ్యకొంటిని.

నాశక్తి కొంచెము లేక భాషను సేవింప నుద్యమించుట యందు నెర వేల— ఏది యెట్లున్నను, నన్ను లనాదరించి గౌరవించినందులకు నాకృతజ్ఞతాపూర్వక వందనములు మీకర్పించుట నాప్రథమవిధిగా నెంచువాడను. దయతో నంగీకరింపుడు.

మున్ను వార్తా పత్రికలలో బాహుపురి ప్రముఖుల గ్రంథాలయోద్యమములను, మెచ్చుకొనదగిన వారి యుత్సాహమును జదువుచు, [illegible] గ్రంథాలయము నొకతరి గాంచ దలంచి యుంటిని.

కొండికయుల క్రిందటినుండి [illegible] ఆంధ్ర సారస్వతమహాసభ జరుపుతరి నామిత్రులకు శ్రీయుతులు [illegible] బలరామయ్యనాయుడుగారు నన్ను సభ [illegible]

హాలయము మొదలకెత్తి నాయసమర్థత జ్ఞప్తికిరా, స్వాంగీకారముగ వల్లెయనియూరకుంటిని— తరుగ వారు నన్ను గోర, వారువప్పు ప్రముఖులకు నావైనుండు నభిమాన మని తలంచితిని. ఇంకను, మీయుద్యమములకును, మీదేశభక్తికిని, మీభాషా సేవకును మిమ్మభినందించుచున్నాను.

సోదరులారా, ప్రకృతమునందు జాతీయోద్యమములు, జాతీయాభిమానము, జాతీయభావము, దేశోద్ధరణము, తల లెత్తి దమ స్వకాలమును దేశోద్ధారణమునకై ధారపోయు మహానీయులు బయలుదేరి, యాంగ్ల పరిపాలనము క్రింద, మానవస్వాతంత్ర్యలబ్ధికై స్వపరిపాలన విధాన మాసించి సక్రమాందోళనము జరుపుచుండుట యెల్ల రెరింగినవిషయమే. స్వపరిపాలనానిర్వహణమునకు మూలము రాజనీతి, పరిశ్రామిక విద్యలునై యున్నవి. విద్యలకుమూల మాలోచింప పాఠశాలలును, గ్రంథాలయములునుగ నేలుచున్నవి.

## ఆంధ్రభాష — గంజాముమండలము.

ఆంధ్రదేశమున నుత్తరసీమాంతమున నున్న గంజాము మండలమునం దచ్చటచ్చట నుత్కళముకొంత ప్రబలియున్నను తెలుగుబాసయె స్వాతంత్ర్యస్థానమున నిలిచియున్నది. ఇపుడు దేశమున వ్యాపించిన ప్రబోధయుగము నిద్దరనుండి మేల్కొలుప ఇటీవలి విజ్ఞానచంద్రికాది గ్రంథనిలయ ప్రతిష్ఠాపనలు భారతీయ, ఆంధ్ర పత్రికాది వార్తావాహిక లుద్బోధించుచుండ, నవీనాశయముల నైకొనుచు నాంధ్రోద్యమము ప్రబలుచు దేశమంతటను వ్యాపించుచున్నది. మామండలమున ప్రాదేశిక కవిపుంగవులు, వక్తలును, విజ్ఞాన వేత్తలును బయలు వెడలసాగిరి. వీరిరచనలును సమంజసములై యొప్పుచున్నవి.

ఈమండలమునందలి భౌతిక, ప్రాకృతిక భూగోళముల నిదానించినను, సమాజసంఘముల పరికించినను, చారిత్రకవిషయముల దెస దృష్టి బరపినను, స్వాభావిక దృశ్యముల నవలోకించినను, కవిజనహృదయరంజకముగ గానవచ్చును. భాట్టమతమును భారతవర్షమున నెలకొలిపిన శ్రీ కుమారిలభట్టు ఈమండలముననే జన్మగ్రహణ మొనర్చె నట్లు పెక్కండ్రు సమర్థించుచున్నారు. ఇచట తొల్లింటి పండితబృందములు విహరించ గల్గినను స్థానీయ భూపతులు పెక్కండ్రు మిక్కిలి భాషాభిమానులగుటచే వసనుత్సాహము గలుగక పాతిపెట్టబడిన ధనసంచయముంబోలె మరుగుపడియుండి కళింగదేశపు టుత్తరదిశను ప్రసిద్ధమాంధ్రజన పదముగ జేరెన్నిక గాంచిన "పండిత గ్రామము"— పురాణములందు వివరింప బడినది— ఈ మండలమందున్నది,

## గ్రంథాలయములు.

అయ్యలారా! భావ ప్రకటనమునకు లోకమున పెక్కు సాధనములు కలవు. అందు ముఖ్యములగు సంభాషణము, వ్రాత, అభినయము, చిత్రలేఖనము మొదలగునవి. అందు సంభాషణమును, వ్రాతయు ముఖ్యతమములు. ఒకరు తమ యనుభవముచే దెలిసిన సంగతులను సంభాషించుట అనగా భావముల నుపన్యసించుచు ప్రకటించుట యుపన్యాస మనబడును. ఆ భావములనే వ్రాసి ప్రకటించుట గ్రంథరచన మగును. అట్లు వ్రాయబడిన భావములను గ్రంథము లందురు. ఆ గ్రంథములనే ధన విశేషములుగ నెంచి, కోశములని వాడిరి. అట్టి గ్రంథములు పెక్కు సంగతుల నెరిగించుటచే ఒక విధముగ గురువుల వంటివే. సామాన్యముగ లోకమే ఈవిధముగ విద్యల నెరిగించుటంజేసి గురువుగ నున్నది.

పూర్వులు రచించిన గ్రంథరాజములనుండి పెక్కు విద్యలు నేర్చుకొనుటచేసి కృతజ్ఞతా సూచకముగ గ్రంథకర్తలు తమ కబ్బములందు పూర్వకవిస్తుతి యొనర్చుట వాడుకయై యున్నది,

ఇట్లు భాషకు ముఖ్యాధారములు గ్రంథములని తెలియుచున్నది. గ్రంథరహితమగు భాష నీచస్థితియందున్నదని చెప్పవచ్చును. ఏభాషయందు పెక్కు గ్రంథము లుండునో యాభాష యంత విలువ గలదై యుండును. మన యాంధ్రభాషయం దిప్పటివలెనే మధ్యకాలమునను పూర్వకాలమునను వివిధవిషయములందు పెక్కు గ్రంథములు రచింపబడుచునే వచ్చినవి. కాని తొల్లింటి, మధ్యకాలముల గ్రంథములు ముద్రాయంత్రము లప్పు డుండమిచే విరివిగ వెల్లడి కాకపోయినవి. ఇప్పటి గ్రంథము లట్లుగాక ముద్రింపబడి, వేలగు నకళ్లలో దేశమంతట బరగుచున్నవి. ఈ యుగ కాలములు లభించిన కతమున ప్రతి తావునను గ్రంథాలయస్థాపన మొనరించి, పెక్కు గ్రంథముల జేర్చి, తన్మూలమున కొంత విద్యావ్యాపన మొనరింప మనకు వీలగుచున్నది. ఇంతియ కాదు, నానాటికి పూర్వచరిత్ర వెల్లడించుకొనుచు, ఇక ముందు చరిత్రలు దానికిం జేర్చ ముందుతరముల వారికొరకై దాచియుంచుటకును వీలేర్పడెను.

## గ్రంథాలయములు.

సాధారణముగ నొక్కడు సర్వమైన యుద్గ్రంథములను సేకరింప గోరునో విస్తార ద్రవ్యము వ్యయమగును. గావున పెక్కురు విద్యార్థులు కలిసి యొక్క తావున పెక్కు గ్రంథములం బెట్టి, యందరును గలిసి యుపయోగించుటయె గ్రంథాలయ నిర్మాణము. కాన గ్రంథాలయములు పుస్తకరూపిణీ సరస్వతీ నిలయములుగ పరిగణింపబడు పవిత్రస్థానములు. ఇట్టివి మన మండలమున నింతవర కిరువదియైదేర్పడి పని జేయుచున్నవని వింటిమి. విద్యను వ్యాపింపజేయుటయే వీనిపని గాన గివి యన్నియును జేయు దేశసేవ ఫలోన్ముఖమై, విజ్ఞానధనము దేశమం దంతటను జనసామాన్యమున వ్యాపించినంతట దేశము ఫలవంతమును ధనవంతమును గాగలదు. అట్టి సుదినములు మన కచిరకాలముననే గలుగగలవను నమ్మకమున నెదురు చూచుచుందును.

ఇది యిట్లుండ గ్రంథాలయము లికముం దేమి సేయనగు ననునది ముఖ్యాంశము, ఇదివరకు జేర్చిన గ్రంథములతో సంతృప్తి జెందక వీలగునన్ని గ్రంథములకై యెడతెగని ప్రయత్నము లెప్పుడును సలుపుచునే యుండవలెను. క్రొత్త గ్రంథములు లభించుతరి దానిం దప్పక కొని, చేర్చి పాఠకులకు జదువ నిడవలెను. ఏలయన, ఎల్లరును ప్రాత గ్రంథముల నదేపనిగ జదువ నొల్లక, వినికి క్రొత్త గ్రంథములకై యాసించుచుందురు. గ్రంథమాలలకు ద్రవ్యము గలదేని తగుపత్రికలకు చందాలనంపి తెప్పించుచుండవలెను. గ్రంథాలయములు నెల కొల్ప ప్రోత్సహించవలెను. ఇతర గ్రంథాలయోద్యోగులను మైత్రి నెరపి అనుబంధముల గల్పించుకొనవలెను.

మన యాంధ్రదేశమున ప్రతి గ్రామమునను గ్రామదేవతకు దేవళములు కలవు. ఒక్కొక్క చోట రెండేసి మూడేసి దేవళములుండుట సర్వ సాధారణముగ నున్నది. కొన్ని గ్రామములందు నేటేట నొకటిగాని రెండుగాని జాతరలు జరుగుచునే యుండును. దేవాలయముల క్రిందజాతరలు జరుపుటకు కొద్దిగనో, హెచ్చుగనో ద్రవ్యము సెలవగుట తప్పదు. అట్లే యొక గ్రంథాలయమును, వీలగునేని రాత్రి పాఠశాలయు కూడ నిర్మించు కొనదగుననియు, అందువలన విద్యావంతులగుదురనియు వీలు కలుగునప్పుడెల్ల ప్రజలకు బోధించుచుండవలెను.

అయ్యలారా! మన గంజాము మండలమున తొల్లింటి కవులు రచియించియుండిన పెక్కు తాళపత్రకోశములు ముద్రితమ్ములై ప్రకటింపబడకయుండెననియు, అందు పెక్కులు తరతరములుగ నట్లుండియుండి చెదపురుగులపాలు అగ్నిపాలు నయ్యెననియు యొక ప్రతీతి కలదు. ఇది నిజమయ్యేనేని యట్టి గ్రంథములు గ్రంథాలయములకు లభింపమికి వగచుట తప్పచేయునదేమియు లేదు. ఆంధ్రోద్యమ మారంభము కాగానే మన మండలమున బాలకవులు, ప్రౌఢకవులు తలచూపి, సాహిత్యసేవ సలుపుచు, గ్రంథముల రచించుచు, గ్రంథమాలలు కథావళులు నడపుట మనకెల్లరకును మోదావహమే.

ఈసందర్భమున భారతదేశమున గ్రంథాలయోద్యమమును తన ప్రజల కుద్బోధించి, తామొక కేంద్ర పుస్తక భాండాగారమును ప్రజల కొసంగి యీ యుద్యమమునకు పునరుద్ధారకులై, పేరు గాంచిన శ్రీ బరోడా గైక్వారు మహారాజు గారికి మన దేశమందు వ్యాపించిన గ్రంథాలయోద్యమమున పనిచేయుచుండు వారు కృతజ్ఞులై యుండవలెను. బాబిలోనియా నగరమున పూర్వమొక పుస్తక భాండాగారముండెనట. అక్కాలమున కాగితములు లేకుండుటయు తాళపత్రములపైవ్రాయు పద్ధతినివారెరుంగకుండుటచేతను బంకమట్టి యచ్చులపై అక్షరముల జెక్కించి, ఆవముల బెట్టి కాల్పించి, గట్టిపరచి, వానినే పుస్తకములుగ గ్రంథాలయములయందు నిల్వయుంచుచుండిరట. ఈయచ్చులు వరుసగ చదువుటకు వీలగునట్లు ఒక కొన నంకెలు వేయుచుండిరట. విద్యలను భద్రపరచు వారి యభిమానము పాతరోజులలో నెట్లుండెనో యోచింపుడు,

## విద్య

విద్య యన వేత్తృత్వము లేక తెలిసికొనుట. విద్య విత్తమువలె కేవల మైహికము గాక, దైవ దత్తమువలె జ్ఞానప్రదమగుటచే దైవాంశయో యని తోపక మానదు. ఈమహా ప్రభావ లక్షణ యుతమగు విద్య లేనివా డెంతధనికు డైనను ప్రయోజనము లేదు. విద్యావిహీనునకు విశ్వమున గల విచిత్రములును, విశ్వేశ్వరుని చమత్కార రచనలును, సాధారణముగ బోధపడవు. ఏలనన భగవంతు నెరుంగదగిన జ్ఞానసంపత్తి విద్యావిహీనుని కడ నుండదు. ఇంకను ఔదార్యము, స్వార్థరాహిత్యము, సంఘ సేవ, సమాజ సంస్కరణము మున్నగునవి విద్యావిహీనులకు అనావశ్యకముగ దోచును. మరి కొందరు విద్యావిహీనులలో మూర్ఖతయు ప్రబలి యుంటచే వారు ఎల్లరకు ముల్లువలె బాధకరమగు

పరివర్తనను ప్రదర్శించుచుందురు.

మిత్రులారా! మీరందరు విద్యాధికులే గనుక మీకు విద్య ప్రయోజనమును గూర్చిన ముచ్చటలతో నట్టే కాలము గడపక ఒకటి రెండు నుదాహరణ మిచ్చి యీసంగతిని ముగింతును. ఎన్నియోవేల మైళ్ళ దూరమందు, ఎప్పుడో జీవించియుండిన షేక్స్పియరు మహాకవిం గూర్చి నేడెల్లవారుం దలంచుచున్నారు. మహాకవి కాళిదాసు రచించిన యభిజ్ఞాన శాకుంతలము లోకమంతయు వ్యాపించిన దన్న నతిశయోక్తి కానేరదు. ఇంచుమించుగా అన్ని సభ్య భాషలలోనికిని భాషాంతరీకరణము నొంది, ఏదో యొక పేరు వహించి, వెలయుచు చదువు వారల రంజించుచున్నది. ఏ దేశపు పండితు లభిజ్ఞాన శాకుంతలమును వేనోళ్ల బొగడిరనిన నతిశయోక్తి గాదు. ఇట్లనుట వలన, మన నాగరికత నితర దేశములతో పోల్చినపుడు, మన కవి పుంగవులు మనకు నాధారమని నామనవి.

ఆంధ్ర సారస్వత మేనాడు పొడకొనినదో కాల నిర్ణయము సేయజాలము గాని, నన్నయభట్టారకునినాటికే ప్రాబల్యము వహించి భారత రూపమున వెలసిన దని యొప్పికొనక తప్పదు. సామ్రాజ్యములు పరివర్తనము జెందినవి గాని సారస్వతము నిలచియున్నది. ఆంధ్రోద్యమమునకును ఆంధ్రవాఙ్మయమునకును కార్య కారణ సంబంధము గలదు గావున నీ గ్రంథాల యోద్యమంబులు జాతీయాభినివేశమునకు లక్షణములు గ్రంథాలయోద్యమములు ఆంధ్రోద్యమమునకు ప్రధానాంగము. సోదరులారా! చైతన్య శక్తి భాష యందున్నదని యెరుంగుడు. అట్టి జీవ శక్తి యగు భాష వృద్ధి నొంది విజ్ఞానము విస్తరిల్లిన, గాని యాంధ్రోద్యమము పూర్తి యెట్లగును?

ఈవిద్య నొసంగు గ్రంథములు పలు తెగలుగ నున్నవి. కొన్ని రస ప్రధానాత్మకములు. కొన్ని నీతి ప్రధానాత్మకములు, కొన్ని కళాప్రధానాత్మకములు, కొన్ని చరిత్ర ప్రధానాత్మికములు, కొన్ని జాతీయౌన్నత్య, దేశౌన్నత్య, ప్రధానాత్మికములు—ఇంకను పెక్కు తెరంగులై యున్నవి. అట్టి తరుణమున నొక్క సంగతి మనము మరువరాదు. గ్రంథములు గురువుల వంటివని మున్ను వచించి యుంటిని. అంతియ కాదు, నిష్కళంక స్నేహము గల మిత్రుని వంటివి కావున నవి స్నిగ్ధములై యుండవలెను. దుశ్చరిత్రలును, విప్లవ కారులును, నీతి బాహ్యులును, నిందాకరములును, వంచనకై వ్రాయు విమర్శన గ్రంథములును పుస్తక భాండాగారముల నుంచరాదు. దుష్ట గ్రంథములు దుర్జన మైత్రి వంటివి. విమర్శన గ్రంథములుండిననే గాని భాషా పరిశుభ్రత వన్నె కెక్కదని నే నెరుంగుదును గాని దురదృష్ట వశమున మన యాంధ్ర దేశపు విమర్శకులలో పెక్కండ్రు గ్రంథ రచనను ప్రోత్సాహ మిడుటకు మారుగ తమ పాత పగలనో, అసూయనో మనస్సు నందిడుకొని గ్రంథ కర్తలకే గాక చదువు వారల కెల్లరకు హృదయ బాధకముగ నుండునట్లు పరుష వాక్యములతో విమర్శింప మొదలిడుచు తమ యసహనమును ప్రదర్శించి ఆంధ్ర సరస్వతిని బాధించు చుందురని వచించుటకు విచార మగుచున్నది. అట్టి విమర్శకుల నాంధ్ర మాత పేరట నికనుండి యట్టి విమర్శనములచే భాషను నిరుత్సాహ పరుప వలదనియు గ్రంథము లందలి గుణ దోషములను మాత్ర మేర్పరచి దిద్దికొనుటకు వీలగునట్లు విమర్శించుట అవసరమనియు వేడుచున్నాను. పుస్తక భాండాగారములందు నిష్పక్షపాతముగ అసూయా రహిత చేతస్కులై చేసిన విమర్శములనే యుంపుడని తమ్మందరిని హెచ్చరించుచున్నాను.

మహాశయులారా! దేశోద్ధారకులారా! సబ్బుబిళ్లలు చేయుట, క్రొవ్వొత్తులు చేయుట గిల్టు పనులు చేయుట, గడియారములు, ద్విచక్ర శకటములు(Bicycles), హార్మోనియములు, మొదలగు వానిని మరమ్మత్తు సేయుట, ఛాయాపటములు తీయుట, గారడి చేయుట, మందులు, పానకములు, షర్బత్తులు, దంత చూర్ణములు, తల నూనెలు, మొదలగు పరిశ్రమలు, మన దేశ మందు కన్న జపాన్ మొదలగు విదేశములందు మంచి స్థితి యందున్నవి. ఆపరిశ్రమలం గూర్చిన పుస్తకములు ఏభాష యందున్నను తెప్పించి గ్రంథాలయముల నుంచుట పెక్కండ్రకు చేతి పనుల యందు ప్రోత్సాహ కరముగ నుండును. భాష యలవడదని తలంప వలదు. ప్రోత్సాహ శక్తియే సర్వ ప్రయత్నము లాచరింపం జేయును. ఈ సంగతి తమ యందరి దృష్టియు నాకర్షించు గాక యని కోరెదను. దేశమందు అభివృద్ధి, స్వాతంత్ర్యము ఎటుజూచినను వాంఛింప బడుచున్నది. ఈతరుణమున పుస్తక భాండాగారములను కథల తోడను, పురాణములతోడను నవలలతోడను నింపి యుంచుట కన్న దేశ చరిత్రములతో నలంకరించుటయే అవసరమని నాకు దోచుచున్నది. వ్యవసాయ స్థితి. సాంఘిక స్థితి, దేశ మందలి విద్యలు, చేతి పనులు, అడవులు, ఖనిజములు, వర్తక

ము, రానుబోను మార్గములు, బాటలు, ఇరుప దారులు, ధూమ నౌకలు, దేశ పాలనము, న్యాయపాలనము, రక్షక భట లక్షణములు, శిక్షలు మొదలగునవి యే యే దేశముల నెట్లు మార్పు చెందినవో తెలుపదగు గ్రంథములం దెప్పించి పుస్తక భాండాగారమున నుంచుట ఇక్కాలపు ముఖ్యావశ్య కృత్యమని నాతలంపు. ఇవి ఏభాషయందున్నను తెప్పించి యుంచ వలయును. గాని యాంధ్రమున లేవని మానరాదు. ఇట్లుజరిగించుట యందు ఒక కఠిన మగు జాగ్రత మీమనంబున నాటించుట నాకు విధి. అది యేదనిన :— చదువు వారల్ప జ్ఞానముచే విప్లవకరమగు నేపనులం జేయ ప్రోత్సాహించ కుండు గ్రంథముల నేరి జాగ్రతతో నీ పని చూచుచుండవలెను. మన దేశోద్ధరణమే మనకు పని యని యెరుంగ వలయును. ప్రస్తుత కాలమం దంతగ మన దేశమున లేకున్నను కొంచెము కాలము క్రిందట దేశోద్ధరణ మునకై పాటుపడు యువకు లనేకులు పెక్కు ఆపదల పాలయిరి. ప్రభుత్వోద్యోగస్థు లిట్టివి యపార్థము చేసు కొన కుండునట్లు, పుస్తక భాండాగారాధిపతులు, జాగ్రత్తగా జూచు చుండ వలెను. ఆంగ్లేయ ప్రభుత్వము క్రిందనే మనము అన్ని యభివృద్ధుల గాంచ వలయునన్న పవిత్ర మంత్రమును మనంబున చదువరులు దృఢముగ నాటించు కొని రేని సర్వమును జయప్రదముగ నుండగలదు.

ఇంకను హిందూ మహమ్మదీయ క్రైస్తవాది మత గ్రంథములు సేకరించి చదువరులకు మతిజ్ఞానము కలిగించుట మరీ ముఖ్యము. వృక్ష శాస్త్రము, ఆరోగ్య శాస్త్రము, రసాయన శాస్త్రము, జ్యోతిష శాస్త్రము, ఖగోళ శాస్త్రము, మున్నగు శాస్త్రము లేభాషయందున్నను తెప్పించి యుంచవలెను. గ్రంథములకు వలనే కొన్ని పత్రికల సంచికలు వర్తమానములు, పక్ష, వార ప్రకటనములు, మొదలగునవి పుస్తకాలయములం దుంచవలెను.

మిత్రులారా! వందనములు. మిగుల సహనముతో నానుడులు విను చుండిన మీకందరకు సదేవలిగ శ్రమ మిచ్చుట భావ్యము కాదు; ఐనను మీరు నా కొసంగిన మర్యాదలు, చూపు నాదరణము, ప్రదర్శించు లోకాభి మానములును నన్ను బలహీనునిగ నొనర్చినవి— ఇంకనొకటి రెండు స్వాతంత్ర్యములగు సంగతులు విశద పరచి ముగించు వాడ.

మహాశయులారా! ఆంధ్రోద్యమము సర్వత్ర ప్రాకుచున్న యిక్కాలమున దేశౌన్నత్యమునకు పునస్సవ కళాదీప్తి నన చూపు నీదినములలో, సుఖ సాంఘిక జీవన మునకై విశ్వ ప్రయత్నము జరుగుచున్న నిక్కరిని, ఆంధ్ర వాఙ్మయ ప్రభాభాస మానంబై దిక్కులు వెలుంగుచున్న యీవేళలందు, గ్రంథాలయోద్యమంబులు ప్రబలి యాంధ్రోద్యమమునకు సంపూర్ణ వికాసము లొసంగు చుండు కతన, ఆంధ్ర నీలగిరి యను నొప్పు మహేంద్ర పర్వతము నుండి వెలువడి శీతల వాహిని యై తన నిజ పతి యగు రత్నాకరుం జేర నరిగి, యరిగి మహేంద్ర తన యా నదవ సుమ్యత్సాహమున నిజనాథుం జేరు తావున— పవిత్ర జనార్దన క్షేత్రంబున— తంజాపుర ప్రాంత మునుబోలిన కదళీ, నారికేళ రసాలములచే పచ్చని గాంచు నారామములచే యుద్యాన వన ప్రాంతమునా వాసి కెక్కిన మీ బారువ పురమునకు రావించి యీమహా సభ నున్నతాసన మొసంగి నన్ను గౌరవించుటకు మరియొక మారు నా హృదయ పూర్వక వందనము లర్పించునది యీ రెండవ నొవ. అందునను మీ యీనొందు గ్రంథాలయము విద్యా పోషకుడగు మూడవ రాయర గండమగు శ్రీ కృష్ణ దేవరాయ సార్వభౌముని పేరున విరాజిల్లుచు నాయాంధ్ర చక్రవర్తి యశశ్చంద్రికలచే నాశీర్వదించ బడుచు సర్వ జనోప యోగమై విరాజిల్లు సరస్వతీ మందిరము. దీనిని జనార్దన దేవు డాశీర్వదించి. ఇందుకై శ్రద్ధ వహించి యుండు వారలను- అందు ముఖ్యులగు శ్రీయుత తిత్తి బలరామయ్య నాయుడు గారికి చిరాయు రారోగ్యము లొసంగు గాత మని ప్రార్థించుచుట కన్న నాకంతోషము వెలి బుచ్చుటకు వేరు మార్గము కానరాకున్నది. ఇట్టి శారదా పీఠముం గూర్చి సభాగ్రాసనమునుండి ముచ్చటింప నవకాశము నిల్చుటకు నేను ధన్యుండను.

# విశాఖపట్టణమండలగ్రంథాలయపోటీపరీక్షలు.

## వీరవల్లి తాలూకా

ఈ పరీక్షలు ఈసంవత్సరము జూన్ ౧౯ తేదీన చోడవరము పురమున "బాలకామేశ్వరీ గ్రంథాలయము"వారిచేజరుపబడును. ౧ సాహిత్యము ౨ రాట్నముతో నూలువడకుట పరీక్షింపబడును. భాగవతములోని గజేంద్రమోక్షము ప్రతిపద, టీకా, తాత్పర్య సహితముగ పఠింపనగును. రాట్నము వడకుటలో సౌలభ్యము, చురుకుదనము మున్నగు విశేషములు గమనింపబడును. తాలూకాలోని గ్రామములవారును, విద్యార్థులును, స్త్రీలును, పురుషులును, పరీక్షకు రావచ్చును. పరీక్షయందు త్తీర్ణులగు వారలకు యోగ్యతాపత్రమును గుణాధిక్యతను బట్టి సాహిత్య పరీక్షకు మూడు బహుమతులును నూలువడకు పరీక్షకు మూడు బహుమతులును ఇయ్యబడును. జాతి, మత, వయోనియమములు పాటింపకయే పరీక్ష జరుపబడును. అని శ్రీయుత వేపా భీమశంకరం పంతులుగారు వ్రాయుచున్నారు. ౨౨-౪-౧౯౨౧

## అనకాపల్లి తాలూకా.

అనకాపల్లి తాలూకా పెదమడక గ్రామమున ఈ సం॥ ర వైశాఖ శు ౧౫ రోజున నొక సభ చేయించి సభవారి తోడ్పాటుతో ౧ ఆంధ్ర సాహిత్యము ౨ రాట్నముతో నూలువడుకుట యందు పరీక్షలు జరుపబడును. సాహిత్య పరీక్షనిచ్చిన మొదటిముగ్గురకు మూడు బహుమతులును నూలువడుకుపరిశ్రమయందు కుశలులగు మొదటి ముగ్గురకు మూడు బహుమతులును ఇయ్యబడును. ఆంధ్ర సాహిత్యమునకు భాగవతములోని అంబరీషోపాఖ్యానము పఠనీయ గ్రంథము. పద విభాగము, టీకా తాత్పర్యములును కథాంశములపై ప్రశ్నలకు సమాధానము నిచ్చు సామర్థ్యముండిన చాలును. పండితులు కాని మండలములోని గ్రంథాలయ సభ్యులందరు పరీక్షకు యత్నింపవచ్చును. మరేమైన తెలిసికొనవలసిన సంగతులున్న యెడల నీదిగువ చిరునామాకు వ్రాయదగును.

ముద్దా సోమప్ప శాస్త్రి, శాఖ వీధి, అనకాపల్లి.

# కర్మయోగము

శ్రీవివేకానందస్వామి ప్రణీతము. ప్రాణాయామము, ఆసనములు, మంత్రము, గురువు— ఏమియు అక్కరలేకుండ, సంసారము నందుండియే, యోగ సాధన చేయుచు మోక్షమును సాధించు ఉత్తమ యోగరహస్యము ఇందు తేటతెల్లము చేయబడినది.

స్వామి చిత్రపటముతో సహా వెల ౧-౦-౦ వలయువారిటుల వ్రాయవలెను.

ఆంధ్రపరిషత్తు, బెజవాడ.

# హిందీ నేర్చుకొనెదరా?

అట్లయిన బెజవాడలో మిట్టదొడ్డి రాజానరసింగరావుగారు హిందీభాషను ఉచితముగా నేర్పుచున్నారు. గాంధీమహాత్ములు ఆంధ్రదేశముయొక్క ఉపయోగార్థమై వారినిచ్చట ఏర్పరచినారు- 3 మాసములు వీరివద్ద అభ్యసించినయెడల మీగ్రామములకు పోయి మిగతా వారందరికి నేర్పవచ్చును. రాదలచినవారిట్లు వ్రాయవలెను.

మిట్టదొడ్డి రాజానరసింగరావు,
హిందీప్రచారక్, బెజవాడ.

RSVM01 A118



## రా జ పో ష కు లు

శ్రీ శ్రీరాజా రావు వేంకట కుమార మహీపతి సూర్యారావు బహద్దరుగారు
శ్రీ శ్రీరాజా నాయని వేంకటరంగారావు బహద్దరుగారు
శ్రీ శ్రీ బెల్లంకొండ రాఘవరావుగారు, అగ్రహారందారు

## పో ష కు లు

శ్రీ శ్రీరాజా మోతే గంగరాజు గారు.
శ్రీ శ్రీరాజా గోవింద కృష్ణయాచేంద్ర బహద్దరుగారు.
శ్రీ శ్రీరాజా కోటగిరి వేంకట కృష్ణారావు బహద్దరుగారు.
శ్రీ శ్రీరాజా చెలికాని లక్ష్మారావుగారు.
శ్రీ ముద్దుల రామయ్యగారి కుమారుడు వేంకట చిన్నంరాజు శ్రేష్ఠిగారు
చిరుగుపాటి వేంకట సుబ్బారావుగారు
శ్రీ లక్ష్మీకాంత పుస్తకభాండాగారము, కొవ్వూరువాస్తవ్యులు
నాళం కృష్ణారావుగారు
కుప్పా శ్రీరామశర్మగారు
పోణకా పట్టాభిరామా రెడ్డిగారు

## అ భి మా ను లు

అడుసుమిల్లి గోపాలకృష్ణయ్యగారు, ప్రొప్రయిటరు.
పెద్దిభొట్ల వీరయ్యగారు బి.ఎ.,బి.యల్.
అయ్యదేవర కాళేశ్వరరావు గారు బి.ఏ.,బి.యల్.
సూరి వేంకట నరసింహ శాస్త్రిగారు బి.ఏ.
గూడూరి లక్ష్మణరావు గారు బి.ఏ.
అద్దంకి సత్యనారాయణ శర్మగారు
బొడ్డపాటి హనుమంతరావుగారు
చట్టి నరసింహారావుగారు

మనసు ఫౌండేషన్

పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | RSVM01 A 118 |
| పుస్తకం పేరు | గ్రంథాలయ సర్వస్వము |
| తారీఖు | 7/6/24 |
| ముందు అట్ట | No |
| వెనుక అట్ట | NO |
| మొత్తం పేజీలు | 33 |
| పెద్ద సైజు పేజీలు | No |
| ఖాళీ పేజీలు | NO |
| లేని పేజీలు | NO |
| తయారు చేసినది | Sandhya |
| పేజీలు విడదీసినది | Sandhya |
| స్కాన్ చేసినది | Sandhya |
| పరీక్ష చేసినది | pragathi |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| స్కాన్ చెయ్యనివి | |
| తప్పులు | NO |
| పరిస్థితి | good |